

## సీఎం సభ సన్నాహక సమావేశం

**నవతెలంగాణ-నార్సింగి**

మండల కేంద్రంలోని ఆర్యవైశ్య సంఘం భవనంలో మంగళవారం సీఎం సభ సన్నాహక సమావేశం నిర్వహించారు. దుబ్బాక నియోజకవర్గం నుంచి పోటీ చేయడానికి మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి పేరు వెల్లడించిన అనంతరం నార్సింగి మండలానికి కొత్త ప్రభాకర్‌రెడ్డి మొదటిసారి వచ్చిన సందర్భంగా నార్సింగి మండల బీఆర్ఎస్ నాయకులు, జెడ్పీటీసీ, ఎంపీటీసీలు, సర్పంచులు ఘనంగా స్వాగతం పలికారు. పుష్ప గుచ్ఛం అందించి, శాలువాలు కప్పి, బాణాసంచా కాల్చి మిఠాయిలు తినిపించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ ఈ నెల 23న మెదక్ కలెక్టరేట్, ఎస్పీ కార్యాలయం శంకుస్థాపనకు వస్తున్న సందర్భంగా నిర్వహిస్తున్న సీఎం కెసిఆర్ బహిరంగ సభకు భారీ ఎత్తున ప్రజల్ని తీసుకు రావాలని కార్యకర్తలను సూచించారు. యువకులను పెద్ద ఎత్తున పాల్గొనేలా చూడాలని అన్నారు. సభకు వచ్చి ఇళ్లకు చేరే వరకు జాగ్రత్తగా ఉండాలన్నారు.






### నేడు మెదక్‌లో..

# ప్రగతి శంఖారావం సభ

- సమీకృత కలెక్టరేట్, ఎస్పీ కార్యాలయ నూతన భవనాలు,
- బీఆర్ఎస్ జిల్లా పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవం
- చర్చి కాంపౌండ్ గ్రౌండ్‌లో బహిరంగ సభ
- ముస్తాబైన మెదక్...భారీ ఏర్పాట్లు...జన సమీకరణ
- ఉమ్మడి జిల్లాలో పది స్థానాల్లో గెలుపు ఖాయం: హరీశ్‌రావు

**నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి**

115 మంది అభ్యర్థుల్ని ప్రకటించి దూకుడు పెంచిన గులాబీ బాస్, సీఎం కె.చంద్రశేఖర్‌రావు 'ప్రగతి శంఖారావం' పేరిట ఎన్నికల సభలకు శ్రీకారం చుట్టారు. బుధవారం మెదక్ జిల్లా కేంద్రంలో నూతనంగా నిర్మించిన కలెక్టరేట్, ఎస్పీ భవన సముదాయంతో పాటు బీఆర్ఎస్ జిల్లా పార్టీ కార్యాలయాన్ని సీఎం కేసీఆర్ ప్రారంభించనున్నారు. అనంతరం భారీ బహిరంగ సభలో పాల్గొని ప్రసంగిస్తారు. కేసీఆర్ రాక కోసం మెదక్ పట్టణం ముస్తాబైంది. మెదక్ నియోజకవర్గంతో పాటు చుట్టుపక్కన మండలాల నుంచి భారీ జన సమీకరణ చేయనున్నారు. మంత్రి హరీశ్‌రావు మెదక్‌లో మకాం వేసి సీఎం పర్యటన విజయం చేసేందుకు ఏర్పాట్లు చూస్తున్నారు. మెదక్ సభలో కేసీఆర్ కొన్ని పథకాల్ని కూడా ప్రారంభించనున్నారు. సీఎం కేసీఆర్ ఉమ్మడి మెదక్ జిల్లా నుంచి పోటీ చేయనున్నారు. సంగారెడ్డి, సిద్దిపేటతో పాటు మెదక్ జిల్లాకు కూడా మెడికల్ కళాశాల ఇవ్వడమే కాకుండా అనేక సాగునీటి ప్రాజెక్టులకు నిధులు పనులు పూర్తి చేయించారు. ఉమ్మడి మెదక్ జిల్లాపై ప్రత్యేక దృష్టి సారించిన సీఎం కేసీఆర్ రాబోయే ఎన్నికల ప్రచారాన్ని సైతం ఇక్కడి నుంచే మొదలు పెట్టనున్నారు. మెదక్‌లో నిర్వహించే ప్రగతి శంఖారావం సభ ద్వారా ప్రజల్లో మరింత పట్టుబిగించేందుకు బీఆర్ఎస్ ప్రయత్నిస్తుంది. ఉమ్మడి మెదక్ జిల్లాలో పది అసెంబ్లీ స్థానాలకుగాను అన్ని చోట్ల గెలిచేందుకు గులాబీ నేతలు ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతున్నారు. సీఎం పర్యటనను విజయం వంతం చేయడం కోసం భారీ ఏర్పాట్లు చేశారు.

**కలెక్టరేట్, ఎస్పీ నూతన భవనాల ప్రారంభం**

మెదక్ జిల్లాగా ఉన్నప్పటికీ జిల్లా కేంద్రం సంగారెడ్డిలో ఉండేది. నూతన జిల్లాలు ఏర్పాటు చేయడంతో మెదక్ ప్రత్యేక జిల్లాగా ఆవిర్భవించింది. దీంతో జిల్లా కేంద్రంలో జిల్లా కలెక్టరేట్, జిల్లా పోలీస్ కార్యాలయాలు ప్రవేట్ భవనాల్లో కొనసాగాయి. దీంతో సొంత భవనాలు నిర్మించేందుకు నిధులు మంజూరు చేశారు. కలెక్టరేట్ నూతన భవన సముదాయంతో పాటు ఎస్పీ కార్యాలయానికి నూతన భవన నిర్మాణాలు పూర్తయ్యాయి. వీటిని సీఎం కేసీఆర్ చేతుల మీదుగా బుధవారం ప్రారంభించనున్నారు. రెండు భవనాలు పరిపాలనా వ్యవహారాలు నిర్వహించేందుకు అనువుగా తీర్చిదిద్దారు. నూతన భవనాలతో పాటు పర్నీచర్, కంప్యూటర్ సిస్టమ్స్, కాన్ఫరెన్స్, మీటింగ్ హాల్స్, చాంబర్స్, వివిధ శాఖలకు ప్రత్యేక విభాగాలేర్పాటు చేశారు. రెండు భవనాలను సీఎం ప్రారంభించేందుకు సిద్ధం చేశారు. విద్యుత్ దీపాలంకరణ, పూలమాలలతో అలంకరణ చేశారు. జిల్లా కేంద్రంలో నిర్మించిన బీఆర్ఎస్ జిల్లా పార్టీ కార్యాలయ భవనాన్ని సీఎం కేసీఆర్ ప్రారంభించనున్నారు.

**సీఎం పర్యటన ఇలా...**

సీఎం కేసీఆర్ బుధవారం హైదరాబాద్ నుంచి రోడ్డు మార్గాన రానున్నారు. ఉదయం 11 గంటలకు ప్రగతి భవన్ నుంచి బయలుదేరుతారు. పటాన్‌చెరుకు చేరుకోగానే స్థానిక ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలుకుతారు. నర్సాపూర్ మీదుగా 1 గంటకు మెదక్ పట్టణానికి చేరుకుంటారు. తొలుత బీఆర్ఎస్ భవనాన్ని ప్రారంభిస్తారు. అనంతరం 1.20 గంటలకు ఎస్పీ కార్యాలయం, 1.45 గంటలకు సమీకృత కలెక్టరేట్ నూతన భవనాన్ని ప్రారంభిస్తారు.

**మెదక్ నుంచే ఫింఛన్ల పెంపు ప్రారంభం**

నూతన భవనాల ప్రారంభోత్సవం తర్వాత అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించనున్నారు. ఆ సమావేశంలో వికలాంగులకు పింఛన్ రూ.3116 నుంచి రూ.4116కు పెంపు, బీడీ టేకీదారులు, ప్యాకర్లకు కూడా ఆసరా పింఛన్లు ఇచ్చే కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. సీఎం కేసీఆర్ మెదక్‌లో ఫించన్ పెంపును ప్రారంభించిన తర్వాత అన్ని జిల్లాల్లోనూ మంత్రులు, ఎమ్మెల్యేలు కూడా వికలాంగుల పింఛన్ పెంపును ప్రారంభిస్తారు. మెదక్ జిల్లాతో పాటు ఉమ్మడి జిల్లా ప్రగతి, సంక్షేమం కోసం మరి కొన్ని వరాలను కూడా ప్రకటించే అవకాశముంది. మధ్యాహ్న భోజనం తర్వాత బహిరంగ సభలో పాల్గొంటారు.

**4 గంటలకు బహిరంగ సభ...ముస్తాబైన మెదక్**

ప్రారంభోత్సవాలు ముగిశాక చర్చి కాంపౌండ్ గ్రౌండ్‌లో నిర్వహించే భారీ బహిరంగ సభలో సీఎం కేసీఆర్ పాల్గొని ప్రసంగించనున్నారు. సీఎం పాల్గొనే సభకు జనం భారీ ఎత్తున వచ్చేలా మంత్రి హరీశ్‌రావు, స్థానిక ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి, నర్సాపూర్, నారాయణఖేడ్ ఎమ్మెల్యేలు మదన్‌రెడ్డి, భూపాల్‌రెడ్డి, ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి తమ ప్రాంతాల నుంచి భారీ ఎత్తున కార్యకర్తలు, ప్రజల్ని తరలించేందుకు ఏర్పాట్లు చేశారు. మధ్యాహ్నం 4 గంటలకు జరిగే సభకు మెదక్ నియోజకవర్గంలోని అన్ని మండలాలు, పట్టణాల నుంచి భారీగా జన సమీకరణ చేయనున్నారు. మెదక్ అభ్యర్థిగా పద్మాదేవేందర్‌రెడ్డిని ప్రకటించడంతో బీఆర్ఎస్ శ్రేణులు జోష్‌లో ఉన్నారు. అదే ఊపులో సీఎం సభకు కూడా తరలి వచ్చేందుకు సిద్ధమయ్యారు. మెదక్ సమీపంలో ఉన్న నర్సాపూర్ నియోజకవర్గంతో పాటు గజ్వేల్ నియోజకవర్గంలోని తూప్రాన్, మనోహరబాద్, నారాయణఖేడ్ నియోజకవర్గంలోని పెద్ద శంకరంపేట, దుబ్బాక నియోజకవర్గంలోని నార్సింగ్, చేగుంట ప్రాంతాల నుంచి జనసమీకరణకు ఏర్పాట్లు చేశారు. మెదక్ పట్టణం ముస్తాబైంది. కేసీఆర్‌కు ఘన స్వాగతం పలుకుతూ భారీ ఎత్తున ఫ్లెక్సీలు, కటౌట్లు పెట్టారు. గులాబీ జెండాలు, తోరణాలతో అలంకరించారు.

## నామినేటెడ్ పోస్టుల్లో ముదిరాజులకు న్యాయం చేయాలి



**నవతెలంగాణ-జోగిపేట**

నేడు(బుధవారం) మెదక్ జిల్లాలో నిర్వహించే సీఎం సభలో ముదిరాజుల ప్రస్తావన తీసుకువచ్చేలా కృషి చేయాలని మంత్రి హరీశ్‌రావును ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ నారాయణ తెలిపారు. మంగళవారం మంత్రి నివాసంలో హరీశ్‌రావును కలిసి వినతి చేశారు. ముదిరాజులకు సంబంధించిన పలు సమస్యలను సీఎం ప్రస్తావించేలా చెప్పాలన్నారు. బీసీ డీ నుంచి బీసీఏలోకి మార్చా లని, జిల్లాలో ఫిషరీస్ సొసైటీల ఎన్నికలు పూర్తి చేసి, రాష్ట్ర ఫిషరీస్ ఫెడరేషన్ ఎన్నికలు జరపాలన్నారు. మత్స్య సంరక్షణ చట్టం ఏర్పాటు చేయాలన్నారు. ముదిరాజు కార్పొరేషన్ ఏర్పాటు చేసి రూ.1000 కోట్లు కేటాయించాలన్నారు. తెలంగాణ మత్స్య శాఖకు రూ.3000 కోట్ల కేటాయించి మచ్చ కుటుంబాలకు లబ్ధి చేకూర్చాలన్నారు. ప్రభుత్వ నామినేటెడ్ పోస్టులలో ముది రాజులకు తగిన అవకాశం కల్పించాలన్నారు. ఆయా సమస్యలపై మంత్రి సానుకూలంగా స్పందించినట్టు చెప్పారు.

26

## గౌరారం పోలీస్‌స్టేషన్ సందర్శించిన అడిషనల్ డీసీపీ



**నవతెలంగాణ వర్గల్**

గౌరారం పోలీస్‌స్టేషన్‌ను మంగళవారం అడిషనల్ డీసీపీ యస్.మల్లారెడ్డి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలు, సీసీ కెమెరాల పనితీరును పరిశీలించారు. పోలీస్ స్టేషన్లో పరిధిలో ఉన్న గ్రామాల గురించి సంబంధిత ఎస్సైలను అడిగి తెలుసుకున్నారు, గ్రామాలలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు పనితీరు ఎలా ఉందని ఆరా తీశారు. ఏవైనా సీసీ కెమెరాలు పనిచేయకపోతే సంబంధిత ప్రజా ప్రతినిధులతో కలసి వెంటనే రిపేర్ చేయించాలని అధికారులకు సూచించారు. ఏ రకమైన కేసులు నమోదయితున్నాయని అడిగి తెలుసుకున్నారు. మరియు రాత్రి సమయాల్లో పెట్రోలింగ్ బ్లూ కోల్ట్స్ విధులు సక్రమంగా నిర్వహించాలని సూచించారు. డయల్ 100 కాల్ రాగానే వెంటనే రెస్పాండ్ కావాలని, సరైన సమయంలో అక్కడికి వెళ్లి సమస్య పరిష్కరించాలని తెలిపారు. కేసుల ఛేదనలో టెక్నాలజీ బాగా ఉపయోగించాలని సూచించారు. పరిశుభ్రత పచ్చదనంతో మంచి ఆహ్లాదకరమైన వాతావరణంలో తెలిపారు. ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ రూరల్ సీఐ జానకిరామ్ రెడ్డి, మర్కుక్ ఎస్ఐ శంకర్, గౌరారం ఎస్ఐ విజయభాస్కర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పలువురికి ఇందిరమ్మ తోబుట్టు బాండ్ల పంపిణీ



**నవతెలంగాణ దుబ్బాక రూరల్ :** రాజక్కపేట్ గ్రామానికి చెందిన కొరివి శిరీష పర్శారాములు, చీకోడ్ గ్రామానికి చెందిన పల్లంపల్లి లావణ్య శ్రీధర్ దంపతులకు ఆడబిడ్డలు జన్మించారు. విషయం తెలుసుకున్న తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ ఎగ్జిక్యూటివ్ మెంబర్, తెలంగాణ కాంగ్రెస్ అధికార ప్రతినిధి, దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ నాయకురాలు కత్తి కార్తిక గౌడ్ ఆదేశాల మేరకు మంగళవారం వారిని కలిసి ఇంద్రమ్మ తోబుట్టు కార్యక్రమంలో భాగంగా టీం కార్తిక ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆడబిడ్డకు బేబీ కిట్, బేబీ డ్రెస్, రూ.5 వేల పోస్టల్ ఫిక్స్ డిపాజిట్ బాండ్స్ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంద్రమ్మ తోబుట్టు కార్యక్రమం ఆడపిల్ల బరువు కాదు, బహుమానమని అన్నారు. కార్యక్రమంలో కొత్త దేవి రెడ్డి (దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్), బాల్ రెడ్డి, మిద్దె భూపాల్ గౌడ్ (సిద్దిపేట జిల్లా సేవాదళ్ కార్యదర్శి), అశోక్ గౌడ్, ఐరేని సాయితేజ గౌడ్, యాదగిరి, మల్లేశం, ఎల్లం తదితరులు పాల్గొన్నారు.

# హామీలను అమలు చేయాలి

- జిల్లా అభివృద్ధికి నిర్దిష్ట హామీలివ్వాలి • సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ.మల్లేశం




**నవతెలంగాణ-మెదక్**

మెదక్ జిల్లాకు గతంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని, జిల్లా సమగ్రాభివృద్ధికి నిర్దిష్ట హామీలివ్వాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ.మల్లేశం డిమాండ్ చేశారు. బుధవారం జిల్లాకు ముఖ్యమంత్రి విచ్చేస్తున్న సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక కేవల్ కిషన్ భవన్‌లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 2018లో జిల్లాకు ముఖ్యమంత్రి కేసిఆర్ వచ్చిన సందర్భంగా మెదక్ రింగు రోడ్డు, మెదక్ పట్టణంలో మినీ ట్యాంక్ బండ్ ఏర్పాటు హామీలు అమలు కాలేదని విమర్శించారు. ట్యాంక్‌బండ్ పనులు నత్త నడకన నడుస్తున్నాయన్నారు. రింగు రోడ్డు వేయడానికి నిధులు మంజూరు చేయలేదని విమర్శించారు. జిల్లాను అభివృద్ధి చేయడం మాట అటుంచి ఇప్పటికే ఉన్న జిల్లా కేంద్ర కార్యాలయాలను సిద్దిపేటకు తరలించి జిల్లాకు తీవ్ర అన్యాయం చేశారని దుయ్యబట్టారు. కలెక్టర్, ఎస్పి కార్యాలయాల ప్రారంభించడానికి వస్తున్న సందర్భంగా జిల్లా సమగ్రాభివృద్ధికి నిర్దిష్ట హామీలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మెదక్ చుట్టూ రింగ్ రోడ్డుకు నిధులు మంజూరు చేయాలని, ట్యాంక్ బండ్ పనులు వెంటనే పూర్తి చేయాలని, ఎన్ఎస్ఎఫ్ పరిశ్రమను పునరుద్ధరించి, కార్మికుల బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. మెదక్ జిల్లా కేంద్రంలో పరిశ్రమలను ఏర్పాటు చేయాలని, మంజీర నదిపై గల ఘనపురం ఆనకట్ట ఎత్తు పెంపు పనులు వెంటనే పూర్తి చేయాలని, టేక్మాల్, పాపన్నపేట్, అల్లాదుర్గం మండలాలకు సాగునీరు అందించే విధంగా గుండువాగుకు సింగూరు డ్యామ్ నీటిని ఎత్తిపోతల ద్వారా తరలించాలన్నారు. జిల్లాలో పత్తి, జొన్నల పంటలకు శాశ్వత కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని, జిల్లా కేంద్రంలో పిజి కాలేజ్, ప్రభుత్వ ఇంజనీరింగ్ కాలేజీ, రామయంపేట, తుప్రాన్‌లో ప్రభుత్వ డిగ్రీ కాలేజీలు, ప్రతి మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కాలేజీ ఏర్పాటు చేయాలన్నారు. సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కె.మలేశం, జిల్లాకమిటి సభ్యులు సంతోష్, కార్యకర్తలు లచ్చాగౌడ్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## మైనంపల్లి దిష్టిబొమ్మ దహనం



**నవతెలంగాణ-అక్కన్నపేట :** రాష్ట్ర ఆరోగ్య ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావుపై మైనంపల్లి హనుమంతరావు చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ మంగళవారం అక్కన్నపేట మండల బీఆర్ఎస్ అధ్యక్షులు పెసర సాంబరాజు ఆధ్వర్యంలో దిష్టిబొమ్మను దహనం చేశారు. అభివృద్ధిప్రదాత అయిన హరీశ్‌రావును అనే శక్తి నీకు ఉందా అని ప్రశ్నించారు. హనుమంతరావు పెద్ద దొంగ అని వ్యాఖ్యానించారు. కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి మాలోతు బీలునాయక్, గ్రామ శాఖ అధ్యక్షులు నక్కరాజు, మాజీ సర్పంచ్ ఎండి షాబుద్దీన్, సినియర్ నాయకులు జాగిరి రవీందర్, చెవుల సదయ్య, కొయ్యడ రాజు, తరిగొప్పుల సదయ్య, వేల్పుల సంపత్, బత్తిని చిరంజీవి, యూత్ నాయకులు పెసరు శ్రీకాంత్, మంద మహేందర్, బోయిని గణేష్, స్వామి, అరవిందు పాల్గొన్నారు.

# కండ్లకు నల్లగంతలతో ఏఎన్ఎంల నిరసన



**నవతెలంగాణ-సంగారెడ్డి**

కాంట్రాక్ట్ ఏఎన్ఎంలను రెగ్యులర్ చేయాలని.. వారికి రాత పరీక్ష రద్దు చేయాలని గత ఎన్ని రోజులుగా ఏఎన్ఎంలు నిరవధిక సమ్మె చేస్తున్నారు. సమ్మెలో భాగంగా మంగళవారం కండ్లకు గంతలు కట్టుకుని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మెడి కల్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ఎం.యాదగిరి మా ట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం రెండుసార్లు యూ నియన్లతో చర్చలు జరిపినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వ మొండి వైఖరిని వీడడం లేదన్నారు. రాష్ట్రంలో పని చేస్తున్న ఏఎన్ఎం అందర్నీ డైరెక్ట్‌గా రెగ్యులర్ చేయ డానికి అవకాశాలు ఉన్నాయన్నారు. కానీ రాష్ట్ర ప్రభు త్వం దీనిపై దష్టి పెట్టకుండా మొండిగా రాత పరీక్ష ద్వారానే రిక్రూట్మెంట్ చేస్తామని అంటున్నదన్నారు. ఇప్పుడు ఇచ్చిన నోటిఫికేషన్‌లో 1520 పోస్టులు ప్రకటించి యూనియన్లతో చర్చల అనంతరం 400 పైచిలుకు పోస్టులు పెంచిందన్నారు. గతంలో లేని పోస్టులు.. చర్చల అనంతరం ఎలా పెరిగాయన్నారు. కావున రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర జనాభా ప్రాతిపదికన, సబ్ సెంటర్ ప్రాతిపదికన కనుక లెక్కలు తీస్తే ఏఎన్ఎం పోస్టులు పెరగడానికి అవకాశాలు విస్తతంగా ఉన్నాయన్నారు. దీనివల్ల రాష్ట్రంలో ఉన్న ఏఎన్ఎం లందరినీ రెగ్యులర్ చేయడానికి అవకాశం ఉంటుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మొండిగా రాత పరీక్ష ద్వారానే పోస్టుల్ని నింపుతామని కూర్చోవడం మూలంగా రాష్ట్రంలో కాంట్రాక్టు పద్ధతిలో గత 20 ఏండ్లుగా పనిచేస్తున్న ఏఎన్ఎంలు నష్టపోతారన్నారు. రాత పరీక్ష అంటే కొత్తగా వచ్చిన విద్యార్థులతో వీరు పోటీ పడడమే అని.. దీనివల్ల వీరికి నష్టం జరుగుతుందన్నారు. ఇదే వైద్య ఆరోగ్యశాఖలో గతంలో పారామెడికల్ సిబ్బందిని మరియు మెడికల్ ఆఫీసర్లను ఎలాంటి రాత పరీక్ష లేకుండా రెగ్యులర్ చేసినప్పటికీ.. ఏఎన్ఎంల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ద్వంద వైఖరి ఎందుకు అవలంబిస్తున్నదన్నారు. కావున రాష్ట్ర ప్రభుత్వం మొండిగా ఉండకుండా కాంట్రాక్ట్ ఏఎన్ఎం అందరిని రెగ్యులర్ చేయాలని, లేని పక్షంలో సమ్మె ఉధతంగా ముందుకు వెళుతుందన్నారు. ఏదైనా జరిగితే రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకురాలు సంగీత, మాధవి, సంపూర్ణ, శ్యామల, కళ్యాణి, జయ, రాధా, సరళ, మానెమ్మ జానకి, స్వరూపం పాల్గొన్నారు.

## హెలీకాప్టర్లతో పూల వర్షం కురిపిస్తూ సీఎంకు స్వాగతం



**నవతెలంగాణ-గుమ్మడిదల**

నేడు(బుధవారం) మెదక్ పట్టణానికి విచ్చేస్తున్న గులాబీ దళపతి సీఎం కేసీఆర్‌కు.. మండల ప్రారంభోత్సవ గ్రామమైన అన్నారం నుంచి దోమడుగు, బొంతపల్లి, గుమ్మడిదల, మంబాపూర్ వరకు హెలీకాప్టర్లతో గులాబీల పూల వర్షం కురిపిస్తూ స్వాగతం పలకనున్నట్టు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. అనంతరం మెదక్ సభకు భారీ సంఖ్యలో నాయకులు కార్యకర్తలు తరలి రావాలని పిలుపునిచ్చారు. గుమ్మడిదల టోల్గేట్ వద్ద బీఆర్ఎస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో ఎమ్మెల్యే మంగళవారం సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. హెలీకాప్టర్లతో పూల వర్షం కురిపిస్తూ సీఎం కేసీఆర్‌కు స్వాగతం పలుకుతున్నామని.. ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని బీఆర్ఎస్ శ్రేణులు, గిరిజన మహిళలు భారీ సంఖ్యలో పాల్గొనాలని సూచించారు. తాను కూడా ముదిరాజ్ కుటుంబంలో ఒక్కడిగా ఉన్నానన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ సద్ది ప్రవీణ విజయభాస్కర్ రెడ్డి, జెడ్పిటిసి కుమార్ గౌడ్, మాజీ జెడ్పీటీసీ కొలను బాల్‌రెడ్డి, ఎంపీటీసీ ప్రభాకర్ రెడ్డి, సర్పంచులు చిమ్ముల నరసింహారెడ్డి, అభిశెట్టి రాజశేఖర్, దోమడుగు శంకర్, బాణావత్ ఆంజనేయులు, కంచర్ల శ్రీనివాస్, గడ్డం హనుమంత్ రెడ్డి, మేడిపల్లి మురళి, రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, ఎం నరేందర్ రెడ్డి, ఇందుల సురేందర్ రెడ్డి, ఆలేటి శ్రీనివాస్ రెడ్డి, నక్క వెంకటేష్ గౌడ్, మద్దుల బాల్ రెడ్డి, సంజీవరెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు షేక్ హుస్సేన్, ఆలేటి రుక్మారెడ్డి, సంజీవరెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, నరహరి, దర్గ శ్రీనివాస్, ఎండి ఫయాజ్ షరీఫ్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## టు డే లీగ్‌లో ప్రతిభ కనబరిచిన రిత్విక్



**నవ తెలంగాణ - సిద్దిపేట**

సిద్దిపేటకు చెందిన రోల్ల రిత్విక్ హైదరాబాద్ క్రికెటర్ అసోసియేషన్ ప్రతిష్టాత్మక నిర్వహిస్తున్న టు డే లీగ్ క్రికెట్ మ్యాచులో ఉమ్మడి మెదక్ జిల్లా తరుపున పాల్గొని ఈరోజు జరిగిన మ్యాచ్ లో 170 పరుగులు చేశారు. సిద్దిపేట క్రికెట్ అసోసియేషన్ సెక్రెటరీ కల్వకుంట్ల మల్లికార్జున్, విజయ్, కిషోర్, మధు, బాబు, మహేష్ లు రిత్విక్ కు అభినందనలు తెలిపారు.

## అగ్రవర్ణాలకే సీట్లు కేటాయించిన సీఎం



**నవ తెలంగాణ-సిద్దిపేట**

రానున్న ఎన్నికల సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ ప్రకటించిన తొలి జాబితాలో అగ్రవర్ణాలకు పెద్దపీట వేశాడని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తుఇమామ్ అన్నారు. సిద్దిపేటలో ఆయన మంగళవారం మాట్లాడుతూ రాష్ట్రంలో 80 శాతం వరకు బీసీ జనాభా ఉందని, బీఆర్ఎస్ ప్రకటించిన జాబితాలో 8 శాతం కూడా టికెట్లు కేటాయించలేదన్నారు. బీసీలకు చట్టసభల్లో స్థానం కల్పించకుండా వారిని అవమానించారని అన్నారు. ముదిరాజ్‌లకు ఒక్క సీటు కూడా ఇవ్వలేదన్నారు. మైనార్టీలకు కూడా అనుకున్న మేరకు సీట్లు ఇవ్వలేదన్నారు. మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించాలని కేసీఆర్ కుమార్తె కవిత ఢిల్లీలో దొంగ దీక్షలు చేపట్టి రాజకీయ లబ్ధి పొందేందుకు ప్రయత్నం చేశారన్నారు. రాష్ట్రంలో 33 శాతం మహిళలకు సీట్లు కేటాయించని కేసీఆర్‌ను నిలదీస్తావా అని అన్నారు. దీనిపై ఎమ్మెల్సీ కవిత రాష్ట్ర మహిళలకు ఏం సమాధానం చెప్తారన్నారు. కాంగ్రెస్ పార్టీలో అన్ని వర్గాలకు న్యాయం జరిగేలా సీట్లు కేటాయింపు ఉంటుందన్నారు. మరోసారి రాష్ట్రాన్ని దోచుకునేందుకు వస్తున్న కెసిఆర్ టీంకు గుణపాఠం చెప్పేలా ప్రజలు సిద్ధం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ స్టేట్ కోఆర్డినేటర్ దాసరి రాజు, సిద్దిపేట పట్టణ ప్రధాన కార్యదర్శి గ్యదారీ మధు, సిద్దిపేట పట్టణ యువజన అధ్యక్షులు గయాజుద్దీన్, స్వామీ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ టీచర్ల నూతన కమిటీ ఎన్నిక



**నవతెలంగాణ హుస్నాబాద్ రూరల్**

తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ హుస్నాబాద్ నూతన కార్యవర్గాన్ని మంగళ వారం హుస్నాబాద్ మండల పరిషత్ కార్యాలయంలో ఎన్నుకు న్నారు. అధ్యక్షురాలుగా డి వసుమతి, ఉపాధ్యక్షురాలుగా డి పద్మ, కోశాధికారిగా జయలక్ష్మి, కార్యదర్శిగా ఎల్ సుజాతను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కమిటీని టీఎన్జీవో కు అనుబంధంగా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో నాన్ గెజిటెడ్ ఆఫీసర్ హుస్నాబాద్ అసోసియేషన్ అధ్యక్షులు బి.పరుశురాం, జే.రవీందర్ రావు, సెక్రటరీ జి.మోహన్, ట్రెజరర్ శ్రీనివాస్ ఉపాధ్యక్షురాలు లలిత, జాయింట్ సెక్రెటరీ చంద్రకళ, రవీందర్, సభ్యులు రేణుక మునిందర్, అంగన్వాడీ టీచర్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ రాష్ట్ర సభ్యులు అంబమ్మ జిల్లా కార్యదర్శి పుష్ప, జిల్లా ప్రాజెక్టు అధ్యక్షులు బి శైలజ, జిల్లా కమిటీ సభ్యులు పద్మ, కృష్ణవేణి, విజయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు



**నవతెలంగాణ-కోహెడ**

హుస్నాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే వొడితెల సతీష్‌కుమార్ బీఆర్ఎస్ పార్టీ నుండి మూడవసారి ఎమ్మెల్యేగా టికెట్ రావడం పట్ల మంగళవారం హుస్నాబాద్ క్యాంపయర్ కార్యాలయంలో కోహెడ గ్రామశాఖ అధ్యక్షుడు బండ వెంకటస్వామి ఆధ్వర్యంలో శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ హుస్నాబాద్ నియోజకవర్గ అభివృద్ధికి ఎంతగానో కృషి చేశారని, రానున్న ఎన్నికలలో హ్యాట్రిక్ విజయం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. మాజీ సర్పంచ్ మంద రాజయ్య, నాయకులు ఉల్లి చంద్రమౌళి, ప్రధాన కార్యదర్శి బబ్బురు శ్రీనివాస్‌గౌడ్, తలారి నర్సయ్య, బండెల రాజమౌళి పాల్గొన్నారు.

## సీఎం సభను జయప్రదం చేయండి



**నవతెలంగాణ- కొల్చారం**

నేడు మెదక్ జిల్లా కేంద్రంలో నిర్వహించే బీఆర్ఎస్ భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని బీఆర్ఎ స్ మండల అధ్యక్షుడు గౌరీశంకర్ అన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. జిల్లా కేంద్రం మెదక్‌లో నూతనంగా నిర్మించిన కలెక్టరేట్ భవనం, జిల్లా ఎస్పీ కార్యాలయాలను బుధవారం సీఎం కేసీఆర్ లాంఛనంగా ప్రారంభిస్తారని తెలిపారు. నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్ రెడ్డి ఆదేశాల మేరకు కొల్చారం మండలం నుంచి ప్రజలను పెద్ద ఎత్తున తరలించి సభను విజయవంతం చేసేందుకు సన్నాహాలు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ముత్యంగారి సంతోష్ కుమార్, మండల యువత అధ్యక్షుడు సంతోష్ రావు, దేవన్నగారి శేఖర్, వడ్ల ప్రభాకర్, కాశీనాథ్, సర్పంచ్ గోదావరి, వెంకట్ గౌడ్ పాల్గొన్నారు.

## ఎంపీని మర్యాదపూర్వకంగా కలిసిన బీఆర్ఎస్ నాయకులు



**నవతెలంగాణ-తొగుట**

ఎంపీటీసీ సుతారి లలిత రమేష్ ఆధ్వర్యంలో ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డిని కలిశారు. మంగళవారం దుబ్బాక నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా కొత్త ప్రభాకర్‌రెడ్డికి టిక్కెట్ కేటాయించిన సందర్భంగా చేగుంటలో మర్యాదపూర్వకంగా కలిసిన శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో తొగుట గ్రామ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గీతంలో 24, 25న స్మార్ట్ ఐడియా థాన్ ఫైనల్స్

**నవతెలంగాణ - పటాన్‌చెరు**

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గీతం స్మార్ట్ ఐడియా థాన్ తుది పోటీలను గీతం ప్రాంగణంలో ఈ నెల 24, 25వ తేదీలలో నిర్వహించనున్నారు. స్టార్టప్ ఇండియా, నార్త్ ఈస్టర్న్ యూనివర్సిటీ సెంటర్ ఫర్ ఎమర్జింగ్ మార్కెట్స్ (సీఈఎం), బోస్టన్లోని నార్త్ ఈస్టర్న్ యూనివర్సిటీ సెంటర్ ఫర్ ఎంటర్ ప్రెన్యూర్ షిప్ ఎడ్యుకేషన్ (ఎన్ఏయూసీఈఈ)ల సహకారంతో ఈ పోటీలను ఏర్పాటు చేస్తున్నట్టు మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. సామాజిక ఆవిష్కరణల ద్వారా స్థిరమైన, స్థితిస్థాపకంగా ఉండే సమూహాలను నిర్మించడంలో సహాయపడే స్టార్టప్లలో పనిచేయడానికి విద్యార్థులను ప్రోత్సహించడం ఈ కార్యక్రమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. మనదేశంలో యూజీ, పీజీ అభ్యసిస్తున్న విద్యార్థులు తమ వ్యవస్థాపక నైపుణ్యాన్ని ప్రదర్శించడానికి ఇదో వేదికగా అభివర్ణించారు. ఆహారం - ఆరోగ్యం, స్టెమ్ కోసం బొమ్మలు, స్థిరమైన ఫ్యాషన్, తక్కువ వ్యయంతో ఆవిష్కరణ అనే నాలుగు ఇతివృ త్తాలుగా ఈ పోటీలను నిర్వహిస్తున్నామన్నారు. దేశవ్యాప్తంగా వెయ్యికి పైగా ప్రతిపాదనలు రాగా, రెండు విడతల వడపోత తరువాత 32 జట్లు సెమీ-ఫైనల్ లోకి ప్రవేశించాయని, వీటితో పాటు తుది పోటీలను కూడా ఈ రెండు రోజుల్లో (24-25 తేదీలలో) పూర్తిచేస్తామని తెలిపారు. ఇందులో పాల్గొనే వారికి పరిశ్రమ నిపుణులు, వ్యవస్థాపకులు, విశిష్ట అతిథులతో ముఖాముఖిని ఏర్పాటు చేస్తామన్నారు. చివరిగా, విజేతగా నిలిచిన జట్టుకు రెండు లక్షల రూపాయల నగదు పురస్కారంతో పాటు బోస్టన్ లో రెండు వారాల శిక్షణకు పంపుతామని, ద్వితీయ స్థానంలో నిలిచిన జట్టుకు లక్ష రూపాయల బహుమతితో పాటు బోస్టన్ లో శిక్షణకు పాక్షిక సాయం అందిస్తామని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. ఇవేకాక మరో మూడు బహుమతులను ఈ పోటీలలో పాల్గొనేవారు గెలుచుకోవచ్చని, సమాజంపై ప్రభావం చూపే ఉత్తమ ఆలోచనకు రూ.50 వేల నగదు పురస్కారంతో పాటు ఒక సభ్యునికి బోస్టన్ శిక్షణకు అయ్యే ఖర్చును భరిస్తామని తెలిపారు. ఉత్తమ మహిళా వ్యవస్థాపక ఆలోచనకు రూ.50 వేల బహుమతితో పాటు ఒక సభ్యురాలికి బోస్టన్ శిక్షణ అందిస్తామన్నారు. లెబెన్ జాన్సన్ పీపుల్స్ ఛాయిస్ అవార్డు (తుది పోటీల సమయంలో ప్రేక్షకుల ఓటింగ్ ఆధారంగా ఎంపిక) గ్రహీతకు రూ.50 వేల నగదు పురస్కారాన్ని అందజేస్తామని తెలియజేశారు.

## ఎమ్మెల్యేను కలిసిన రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు



**నవతెలంగాణ-రామచంద్రాపురం**

పటాన్చెరు నియోజకవర్గం నుంచి మరోమారు బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా మహిపాల్‌రెడ్డిని ప్రకటించడంతో.. రామచంద్రాపురం ప్రభుత్వ రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌కు వెళ్లి మహిపాల్ రెడ్డిని ఘనంగా సన్మానించి అభినందించారు. రిటైర్డ్ ఉద్యోగుల కొరకు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి మరింతగా చేయూతను ఇవ్వాలని ఈ సందర్భంగా సంఘం నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు శంకరం గౌడ్, అసోసియేట్ ప్రెసిడెంట్ నాగభూషణం, ప్రధాన కార్యదర్శి రాములు, నాయకులు శ్రీనివాసరెడ్డి, శంకర్, ప్రకాష్, చక్రపాణి, విశ్వనాథ్ రావు, రామ్‌రెడ్డి, మనోహర్, వీరేశం, మోహన్ రెడ్డి, రాఘవేందర్ చారి, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## హరీశ్‌రావును విమర్శించే హక్కు మైనంపల్లికి లేదు



**నవతెలంగాణ-జోగిపేట**

మంత్రి హరీశ్‌రావును విమర్శించే హక్కు మైనంపల్లి హనుమంతరావుకు లేదని జోగిపేట మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ డిబి నాగభూషణం అన్నారు. మంగళవారం ఆయన జోగుపేటలో విలేకరులతో మాట్లాడుతూ.. హరీషన్న అసలైన తెలంగాణ నాయకుడు అన్నారు. వలసవాదుల కుట్రలను, దాడులను తట్టుకొని ఉద్యమ పార్టీనీ, ఉద్యమాన్ని కాపాడు కుంటూ వచ్చాడన్నారు. రాష్ట్ర ఏర్పాటు తర్వాత తెలంగాణ పునర్నిర్మాణంలో తన మేనమామ అయిన సీఎం కేసిఆర్‌కి కుడిబుజంగా ఉంటూ వస్తున్నాడన్నారు. అలాంటి వ్యక్తిపై ఇష్టారీతిన వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. నాకొక టికెట్, నా కొడుక్కి ఒక టికెట్ అంటూ హరీశ్‌రావుపై మైనంపల్లి హనుమంతరావు దుర్భాషలాడడం సిగ్గుచేటన్నారు. అహంకారంతో మాట్లాడి మైనంపల్లి తనకుతానే రాజకీయ సమాది కట్టుకుంటున్నాడన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రశాంత్ , మోహన్ పాల్గొన్నారు.



## చింతా ప్రభాకర్‌కు అభినందన వెల్లువ

**నవతెలంగాణ-సంగారెడ్డి**

సంగారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా చింతా ప్రభాకర్‌ను సీఎం కేసీఆర్ ప్రకటించడంపై నియోజకవర్గ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. సంగారెడ్డి పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో చింతా ప్రభాకర్‌ను శాలువతో సత్కరించి, పూల బొకే ఇచ్చి అభినందనలు తెలిపారు. అభినందనలు తెలిపిన వారిలో స్వర్ణకారుల సంఘం, సభ్యులు, తాపీ మేస్త్రీల సంఘం, ఆర్పీలు, సంయుక్త ఇంటర్ నేషనల్ స్కూల్ సిబ్బంది, కొండాపూర్ మండల, పట్టణ నాయకులు ఉన్నారు.



## ఎంపీకి ధన్యవాదాలు తెలిపిన ఎమ్మెల్యే

**నవతెలంగాణ-జహీరాబాద్**

జహీరాబాద్ నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేసేందుకు మూడోసారి టికెట్ ఇప్పించినందుకు ఎంపీ బీబీ పాటిల్‌కు ఎమ్మెల్యే మాణికరావు కృతజ్ఞతలు తెలిపారు. 115 మందితో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థుల లిస్టును సీఎం కేసీఆర్ సోమవారం ప్రకటించగా.. అందులో జహీరాబాద్ నియోజకవర్గాన్ని తనకు కేటాయించడం పట్ల ఎమ్మెల్యే హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఎంపీ బి.బిపాటిల్‌ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు.



## కేతకిలో ఎమ్మెలే ప్రత్యేక పూజలు

**నవతెలంగాణ-ఝరాసంగం**

మండల కేంద్రంలోని దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన శ్రీ కేతకి సంగమేశ్వర స్వామి ఆలయంలో జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్‌రావు మంగళవారం ప్రత్యేక పూజలు చేశారు. ముందుగా ఆలయ అర్చకులు మంగళవాయిద్యాలతో, పూర్ణకుంభంతో ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం గర్భగుడిలోని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఆలయ అర్చకులు తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఛైర్మెన్ వెంకటేశం, ఎంపీటీసీ రాజు, సర్పంచ్‌లు జగదీశ్వర్, పరమేశ్వర్ పాటిల్, అమర్జీత్, బీఆర్ఎస్ మండలాధ్యక్షులు రాచ య్య స్వామి, నాయకులు ఏజస్ బాబా, సంతోష్ పాటిల్, క్రిష్ణ,కిషన్, రాజ్‌కుమార్, మాణిక్యం, ఆలయ అర్చకులు, పాలక మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లోకి చేరికలు

**నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్**

నారాయణఖేడ్ మండలంలోని హుంక్రణ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి సమక్షంలో మంగళవారం బీఆర్ఎస్ చేరారు. చేరిన వారిలో వార్డు సభ్యులు బారి శంకర్, మాజీ వార్డ్ సభ్యులు బారి రాములు, దశరథ్,బారి లక్ష్మయ్య, బారి శివ కుమార్, బారి నవీన్ కుమార్ మరియు వారి కుటుంబ సభ్యులు 50 మంది ఉన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ రాథోడ్ లక్ష్మీబాయి రవీందర్ నాయక్, కో-ఆప్షన్ సభ్యులు నవాబ్ తదితరులున్నారు.



## ఎమ్మెల్యేను సన్మానించిన బీఆర్‌టీయూ నాయకులు

**నవతెలంగాణ-ఐడిఏబొల్లారం**

పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డికి మూడోసారి ఎమ్మెల్యే టిక్కెట్‌ను పార్టీ అధిష్టానం కేటాయించడంపై బీఆర్‌టీయూ నాయకులు వి.వరప్రసాద్ రెడ్డి హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డిని కార్మిక నాయకులతో కలిసి మంగళవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జీఎంఆర్‌కు పుష్పగుచ్ఛం అందించి అభినందించారు. సీ.ఎం కేసీఆర్ అండదండలతో ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డిని రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యే'గా గెలిపించుకొని సత్తా చాటుతా మన్నారు. ఈ కార్యక్రమంలో కార్మిక నాయకులు లక్ష్మణ, ఉద్యానంద్, శ్రీరామ్ తివారీ, పద్మ ఆటో యూనియన్ నాయ కులు నాగిరెడ్డి, జంగి రెడ్డి, సురేష్, మధు, కృష్ణ, అశోక్, తదితరులు పాల్గొన్నారు.



## రూ.50 లక్షలతో సీసీరోడ్డు పనులు

**నవతెలంగాణ-జోగిపేట**

జోగి పేట మున్సిపల్ పరిధిలోని 20వ వార్డులో రూ.50 లక్షలతో సీసీ రోడ్డు పనులు కొనసాగుతున్నాయని ఆ వార్డు కౌన్సిలర్ చందర్ నాయక్ తెలిపారు. మున్సిపల్ కమిషనర్ తిరుపతి, ఏఈ విఠోబాతో కలిసి పనులను మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ ఆదేశాల మేరకు వార్డుల్లో కోట్లాది రూపాయలతో సీసీ రోడ్డు పనులు చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు రవీంద్ర గౌడ్, మున్సిపల్ వర్క్ ఇన్‌స్పెక్టర్ మహేందర్ కాలనీవాసులు పాల్గొన్నారు.

## 26న మెగా ప్లాంటేషన్‌కు ఏర్పాట్లు చేయాలి

- జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్



**నవతెలంగాణ-సంగారెడ్డి**

ఈనెల 26న ఒక కోటి ప్లాంటేషన్‌లో భాగంగా జిల్లాలో మెగా ప్లాంటేషన్‌కు అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ సంబంధిత అధికారులకు ఆదేశించారు. కలెక్టరేట్‌లోని తన చాంబర్లో అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురితో కలిసి ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలపై సంబంధిత శాఖల అధికారులతో మంగళవారం సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఒక కోటి మొక్కల ప్లాంటేషన్‌కి సంబంధించి జిల్లాకు కేటాయించిన లక్ష్యం మేరకు ఈనెల 26న మెగా ప్లాంటేషన్‌కు అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రతి మున్సిపాలిటీ, మండలం, అసెంబ్లీ నియోజకవర్గం, గ్రామపంచాయతీలో ప్లాంటేషన్ జరగాలన్నారు. ఆసరా స్పౌస్ పింఛన్లు, పెంచిన వికలాంగుల పింఛన్ల పంపిణీ కి చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారికి సూచించారు. ఆసరా స్పౌస్ పెన్షన్లలో అర్హులు ఎవరూ తప్పిపోరాదన్నారు. రెండో విడతలో బీసీ కుల వృత్తుల లబ్ధిదారులకు లక్ష రూపాయల ఆర్థిక సాయం పంపిణీ వేగవంతం చేయాలన్నారు. మైనార్టీలకు లక్ష రూపాయల చెక్కుల పంపిణీకి ప్రణాళిక సిద్ధం చేయాలని మైనార్టీ శాఖ అధికారికి సూచించారు. ఆయా ప్రక్రియ మొత్తం వేగవంతం చేసి లబ్దిదారులకు పంపిణీ చేసేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు.రెండు రోజులలోగా హౌస్ సైట్స్ పట్టాల పంపిణీ పూర్తి కావాలని సంబంధిత రెవెన్యూ అధికారులకు సూచించారు.ఈ సమీక్షలో అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డిపిఓ సురేష్ మోహన్, బిసి సంక్షేమ అధికారి జగదీష్, మైనార్టీ సంక్షేమ అధికారి దేవుజా, డిఆర్ఓ నగేష్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ రామాచారి, డిఆర్డిఎ ఎపిడి సూర్యారావు, హౌసింగ్ నోడల్ అధికారి తుమ్మ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కేసీఆర్ సభను జయప్రదం చేయాలి



**నవతెలంగాణ-జిన్నారం**

నేడు(బుధవారం) మెదక్‌లో జరగనున్న ముఖ్యమంత్రి కేసీఆర్ సభను విజయవంతం చేయాలని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి పార్టీ శ్రేణులకు విజ్ఞప్తి చేశారు. మండలం ఊట్ల గ్రామంలోని ఓ ప్రయివేటు ఫంక్షన్ హాల్‌లో మంగళవారం ఏర్పాటుచేసిన బీఆర్ఎస్ శ్రేణుల సమావేశానికి ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మండల పరిధిలోని ప్రతి గ్రామం నుంచి పార్టీ శ్రేణులు, కార్యకర్తలు సీఎం సభ పెద్ద ఎత్తున తరలి రావాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా పరిషత్ వైస్ చైర్మెన్ ప్రభాకర్, బీఆర్ఎస్ రాష్ట్ర నేత జిన్నారం వెంకటేష్ గౌడ్, ఆయా గ్రామాల సర్పంచులు, పులిగిల్ల ప్రకాశంచారి, అంతి రెడ్డి గారు లావణ్య శ్రీనివాస్ రెడ్డి, ఖదీర్, ఆంజనేయులు, శెట్టి శివరాజ్, సరిత సురేందర్ గౌడ్, జనార్దన్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**ఎమ్మెల్యే జీఎంఆర్‌కు ఘన స్వాగతం...**

ఎమ్మెల్యే జీఎంఆర్‌కు సంగారెడ్డి జిల్లా పరిషత్ వైస్ చైర్మెన్ కుంచాల ప్రభాకర్, బీఆర్ఎస్ రాష్ట్ర నేత జిన్నారం వెంకటేశం గౌడ్ అంతిరెడ్డి గారి శ్రీనివాస్ రెడ్డి, నీలం సంజీవ ఆధ్వర్యంలో జిన్నారం బీఆర్ఎస్ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. సీఎం కేసీఆర్ ప్రకటించిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థుల జాబితాలో ఎమ్మెల్యే జీఎంఆర్‌ను మూడోసారి అవకాశం కల్పించారని.. ఈసారి కూడా జీఎంఆర్‌నే గెలిపించి.. హ్యాట్రిక్ సాధిస్తామంటూ నాయకులు కార్యకర్తలు స్వాగత ర్యాలీలో నినాదాలు చేశారు.

## ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ప్లీనరీని జయప్రదం చేయాలి



**నవతెలంగాణ-జోగిపేట**

వచ్చేనెల సెప్టెంబర్ 8 నుంచి 10 వరకు సంగారెడ్డిలో జరిగే ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ప్లీనరీ సమావేశాలను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు మహేష్ పిలుపునిచ్చారు. ఈ మేరకు బహిరంగ సభ పోస్టర్‌ను జోగిపేటలోని కళాశాలలో ప్రిన్సిపల్ నరసింహరెడ్డి చేతుల మీదుగా మంగళవారం ఆవిష్కరించారు. అనంతరం మహేష్ మాట్లాడుతూ.. విద్యార్థుల సమస్యల పరిష్కారానికి ఎస్ఎఫ్ఐ అనునిత్యం పోరాడుతున్నదన్నారు. ఈ ప్లీనరీ సమావేశాల్లో గత కార్యక్రమాలు చర్చించి.. విద్యారంగం ఎదుర్కొంటున్న సమస్యలపై భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తారన్నారు. విద్యార్థుల బంగారు భవిష్యత్తు కోసం ఎస్ఎఫ్ఐ చేస్తున్న కృషికి తోడుగా విద్యార్థులు మేధావులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ బహిరంగ సభను జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ చంద్రశేఖర్, ఎస్ఎఫ్ఐ టౌన్ కమిటీ అధ్యక్షుడు లక్ష్మణ్, ఉపాధ్యక్షులు సంతోష్, నాయకులు అక్షయ్, పవన్, రాజు, నితిన్, మహేష్, శ్రీకాంత్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌ను చిత్తుచిత్తుగా ఓడిస్తాం



**నవతెలంగాణ-సంగారెడ్డి**

సీఎం కేసీఆర్ ప్రకటించిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థుల సీట్లల్లో ముదిరాజులకు ఒక్క సీటు కూడా కేటాయించకపోవడం సిగ్గుచేటు.. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను చిత్తుచిత్తుగా ఓడిస్తాం' అని ముదిరాజ్ జేఏసీ చైర్మెన్ డాక్టర్ వినోద్ కుమార్ అన్నారు. సంగారెడ్డి నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థిగా పులిమామిడి రాజుకు టికెట్ కేటాయించకపోవడంతో.. సంగారెడ్డి ముదిరాజ్ మహాసభ కార్యాలయంలో వినోద్ కుమార్ మంగళవారం విలేకర్ల సమావేశం నిర్వహించి మాట్లాడారు. 115 నియోజకవర్గాలకు సీఎం కేసీఆర్ అభ్యర్థులను కేటాయించారని.. కానీ అందులో ఒక్క సీటు కూడా ముదిరాజ్ జాతి బిడ్డలకు కేటాయించకపోవడం ఎంతో సిగ్గుచేటన్నారు. 'అయ్యా కేసీఆర్ మీకు.. మీ బీఆర్ఎస్‌కు ఊడిగం చేసి గత ఎన్నికల్లో మిమ్మల్ని గెలిపించాం' అని ఆవేదన వ్యక్తం చేశారు. కానీ మొత్తం జనాభాలో 16శాతం ఉన్న ముదిరాజ్‌లకు మొండిచేయి చూయించడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. వచ్చే ఎన్నికల్లో కచ్చితంగా ముదిరాజ్ సమాజం ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. తమకు రాజకీయంగా ఏ పార్టీ ఐతే టిక్కెట్లు కేటాయిస్తుందో.. ఆ పార్టీకే ముదిరాజ్‌ల మద్దతు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో బండి కృష్ణ ముదిరాజ్, సోషల్ మీడియా ఇంచార్జి కిరణ్, సంగారెడ్డి జిల్లా ముదిరాజ్ మహాసభ యువత నాయకులు పిఎంఆర్ యువసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాయుద్ధనౌక 'గద్దర్ సంస్మరణ సభ' కరపత్రం ఆవిష్కరణ



**నవతెలంగాణ-సంగారెడ్డి**

ఈనెల 27న పిఎస్ఆర్ గార్డెన్‌లో బహుజన ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించే 'ప్రజా యుద్ధనౌక గద్దర్ సంస్మరణ సభ'ను జయప్రదం చేయాలని కోరుతూ మంగళవారం సంగారెడ్డి ఐబిలో కరపత్రం ఆవిష్కరించారు. గద్దర్ సంస్మరణ సభకు ఆయన అభిమానులు, మేధావులు, ప్రజా సంఘాల నాయకులు, విద్యార్థులు, శ్రేయోభిలాషులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ప్రజాసంఘాల నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో బహుజన ప్రజా సంఘాల నాయకులు, రాములు, అనంతయ్య, యస్ఆర్ , పంబ్బల్ల దుర్గ ప్రసాద్, ప్రేమానందం, రమణి అశోక్, ఎల్. వేణుగోపాల్, శ్రీనివాస్, మురాహరి, అశోక్, బందన్న గౌడ్, పవన్,విద్యాసాగర్, చంద్రగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ సీట్ల కేటాయింపులో బీసీలకు అన్యాయం



**నవతెలంగాణ-సంగారెడ్డి**

బీఆర్ఎస్ ప్రకటించిన ఎమ్మెల్యే అభ్యర్థులు సీట్ల కేటాయింపులో బీసీలకు తీవ్ర అన్యాయం జరిగిందని తెలంగాణ సోషల్ ఫోరం (టీఎస్ఎఫ్) అధ్యక్ష, కార్యదర్శులు, లంటు చంద్రశేఖర్, ఎల్.వేణుగోపాల్ అన్నారు. ఈ మేరకు టీఎస్ఎఫ్ ఆధ్వర్యంలో డా.బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కేవలం 5శాతం జనాభా ఉన్న కొన్ని వర్గాలకే 50శాతం సీట్లు కేటాయించడం, 60శాతం ఉన్న బీసీలకు 23శాతం ప్రకటించడం అన్యాయమన్నారు. ఇప్పటికైనా అవకాశం మేరకు ఈ ఎన్నికల్లో 80శాతం ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీలకు 100 సీట్లు ప్రకటించాలని డిమాండ్ చేసారు. లేని పక్షంలో బహుజనులను, విద్యావంతులను, సామాజిక ప్రజా సంఘాల నాయకులను ఆలోచింప చేసి ఈ ప్రభుత్వాన్ని నిలదీస్తామన్నారు. మిగతా పార్టీలు కూడా జనాభా ప్రాతిపదికన సీట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జి.శ్రీనివాస్, యాదగిరి, పి.పవన్, విద్యసాగర్, నవీన్, చంద్ర గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## బీసీ కాలనీలో అండర్ గ్రౌండ్ డ్రయినేజీ పనులు ప్రారంభం



**నవతెలంగాణ-ఐడిఏబొల్లారం**

బొల్లారం మున్సిపాల్టీ పరిధిలోని 2వ వార్డ్ బీసీ కాలనీలో అండర్ గ్రౌండ్ డ్రయినేజీ పనులను మున్సిపాలిటీ చైర్‌పర్సన్ కొలన్ రోజా బాల్ రెడ్డి కౌన్సిలర్ వారాల గోపాలమ్మలతో కలిసి మంగళవారం ప్రారంభించారు. కార్యక్రమం లో కమిషనర్, ఏఈ శ్రీకాంత్, కాలనీవాసులు పాల్గొన్నారు.

## మొక్కల సంరక్షణకు కృషి చేయాలి



**నవతెలంగాణ-మునిపల్లి**

తెలంగాణకు హరితహారం కార్యక్రమంలో భాగంగా నాటిన మొక్కలను సంరక్షించేందుకు అధికారులు, ప్రజా ప్రతినిధులు కృషి చేయాలని జెడ్పి సీఈవో ఎల్లయ్య, డిపిఓ సురేష్ మోహన్‌లు అన్నారు. మండలంలోని బుదేరా చౌరస్తా నుంచి మునిపల్లి గ్రామం వరకు అధికారులు, ప్రజా ప్రతినిధులు పాదయాత్ర చేసి రోడ్డు కిరువైపులా ఉన్న మొక్కలను పరిశీలించారు. మొక్కలకు వనజీవుల ఆత్మీయ పలకరింపు కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ.. హరితహారం కింద నాటిన మొక్కలు ఎండిపోకుండా.. ఎప్పటికప్పుడు నీరు పోయాలని అధికారులను ఆదేశించారు. మొక్కల పరిసరాల్లో పిచ్చి మొక్కలు లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మునిపల్లి మండల ప్రత్యేక అధికారి రామాచారి, డీఆర్డీఏ అడిషనల్ పిడి వామన్ రావు, మండల పరిషత్ ఎంపీడీవో డాక్టర్ హరి నందన్ రావు, మండల పంచాయతీ ఆఫీసర్ అంజలి దేవి, మండల ఉప తహాసిల్దార్ కృపాదానం, మండల ఏపీవో యాదగిరి, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బంది, గ్రామపంచాయతీ ఫీల్డ్ అసిస్టెంట్లు గ్రామపంచాయతీ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి



**నవతెలంగాణ-అమీన్‌పూర్**

అమీన్‌పూర్ మున్సిపల్ వర్కర్స్ కనీస వేతనం రూ.21వేలకు పెంచాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు బి.నాగేశ్వరరావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అమీన్‌పూర్ మున్సిపల్ కార్యాలయం ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో మంగళవారం ధర్నా నిర్వహించి.. మున్సిపల్ కమిషనర్‌కు మెమోరాండం అందించారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ.. మున్సిపల్‌లో 275 మంది పని చేస్తున్నారన్నారు. ప్రస్తుతం వారు రూ.15600 మాత్రమే వేతనాలు పొందుతున్నారన్నారు. వీరంతా గత 25 ఏండ్లుగా పనిచేస్తున్నారని.. వారికి కనీస వేతనం ఇవ్వకపోవడంతో అప్పులు చేసి కుటుంబాలను పోషించుకునే పరిస్థితి ఏర్పడిందన్నారు. నిత్యావసరాల ధరలు విపరీతంగా పెరిగాయని.. వారికి వచ్చే జీతం సరిపోవడం లేదన్నారు. అందుకే వారికి రూ.21 వేల కనీస వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అందరినీ పెర్మనెంట్ చేయాలని డిమాండ్ చేశారు. మే నుంచి రావాల్సిన వేయి రూపాయల వేతనం, శానిటరీ సిబ్బందితో పాటు ఇతర కార్మికులకు వేయి రూపాలయను ఈనెల నుంచి అమలు చేయాలని డిమాండ్ చేశారు. సబ్బులు, నూనెలు, చెప్పులు, టవల్స్, ప్రతి సంవత్సరం ఇచ్చే యూనిఫాం అందరికీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు జయరామ్, ప్రభు, ఆనంద్, గొట్టయ్య, అగమ్మ, రాములు, వెంకటమ్మ మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

## దళితబంధు సాధనకు ఆగస్టు 29న ఛలో సంగారెడ్డి



**నవతెలంగాణ-సంగారెడ్డి**

దళితబంధు సాధన కోసం ఆగస్టు 29న చేపట్టనున్న ఛలో సంగారెడ్డిని జయప్రదం చేయాలని దళితబంధు సాధన సమితి కన్వీనర్ పోలీస్ రామచందర్ పిలుపునిచ్చారు. ఈ మేరకు సంగారెడ్డి పట్టణంలో మంగళవారం భారీ ర్యాలీ నిర్వహించి కరపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వం ఎస్సీలకు దళితబంధు పేరు చెప్పి.. 'చాట్లో తవుడు పోసి.. కుక్కలకు కొట్లాట పెట్టినట్టు'గా అన్నదమ్ముల మధ్య చిచ్చు పెట్టి కొట్లాట పెడుతున్నదన్నారు. దళితబంధు అనేది బిక్ష కాదు అని.. అది తమకు రాజ్యాంగం కల్పించిన హక్కు అన్నారు. తమ హక్కులకు భంగం కలిగిస్తే మాల మాదిగలు ఊరుకోరని.. ఎక్కడికక్కడ బీఆర్ఎస్ నాయకులను నిలదీస్తారన్నారు. వచ్చే ఎన్నికల కోసం తమ వాడకు ఎవరొచ్చినా.. రూ.10 లక్షల దళితబంధు ఇస్తేనే ఓటు వేస్తామని ఖరాకండిగా చెప్పాలన్నారు. ఈనెల 29న జరిగే ధర్నాలో ప్రతీ ఒక్కరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపుని చ్చారు. కార్యక్రమంలో జె.రత్నం ప్రేమనందం, డి.కిషోర్, అభిషేక్, భాస్కర్, సురేష్, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## గొర్రె కాపర్లకు అండగా ప్రభుత్వం



**నవతెలంగాణ-జోగిపేట**

గొర్రె కాపరులకు ప్రభుత్వం అండగా ఉంటున్నదని ఆందోల్ ఎంపీపీ జోగు బాలయ్య అన్నారు. అన్నాసాగర్ గ్రామంలో 12 మంది రైతులకు 12 యూనిట్ల గొర్రెలను మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ గొర్రె కాపర్లను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు గొర్రెల పథకాన్ని తీసుకువచ్చారన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్ జగన్ మోహన్‌రెడ్డి, జోగిపేట మున్సిపల్ చైర్మెన్ మల్లయ్య, సర్పంచ్ పోచయ్య, నాదులాపూర్ డాక్టర్ సంధ్య, జిల్లా గొర్రెల డైరెక్టర్ భూమయ్య తదితరులు పాల్గొన్నారు.

## మగ్గం ఎంబ్రాయిడరీ వర్క్‌లో స్త్రీలకు ఉచిత శిక్షణ

**నవతెలంగాణ-సంగారెడ్డి**

సంగారెడ్డి బైపాస్ రోడ్‌లో గల స్టేట్ బ్యాంకు గ్రామీణ స్వయం ఉపాధి కల్పన శిక్షణ కేంద్రంలో మగ్గం ఎంబ్రాయిడింగ్ వర్క్‌లో ఉచిత శిక్షణకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్టు డైరెక్టర్ వంగా రాజేంద్రప్రసాద్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మెదక్ సంగారెడ్డి జిల్లాలోని గ్రామీణ ప్రాంత స్త్రీలు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు మున్సిపాల్టీ పరిధిలోని వారు శిక్షణకు అర్హులు కారని.. 18 నుంచి 45 ఏండ్ల వయసు గల స్త్రీలు శిక్షణకు అర్హులన్నారు. నివాస ధ్రువీకరణ రేషన్ కార్డుతో పాటు ఆధార్ కార్డు, విద్యార్థుల అర్హత సర్టిఫికెట్, 4 పాస్ ఫోటోలు అందజేయాలన్నారు. ఈనెల 28 నుంచి నెలరోజులు పాటు శిక్షణ ఉంటుందన్నారు. ఉచిత శిక్షణతో పాటు శిక్షణ కాలంలో ఉచిత వసతి భోజనం సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. స్త్రీలకు మగ్గం ఎంబ్రాయిడరీ వర్క్‌లో నైపుణ్యం శిక్షణతో పాటు వ్యాపార నిర్వహణ, అభివృద్ధి ఖాతాల నిర్వహణ, సంభాషణ నైపుణ్యంలో శిక్షణ ఇస్తారన్నారు. శిక్షణ పూర్తి అయిన తర్వాత మగ్గం ఎంబ్రాయిడరీ వర్క్ కిట్టులను అందజేస్తామన్నారు. మరిన్ని వివరాలకు స్టేట్ బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ కేంద్రంలో సంప్రదించాలన్నారు. దరఖాస్తులను 9704446956, 9490129839కు వాట్సాప్ కూడా చేయవచ్చు అన్నారు.



## ఒంటి కాలిపై నిలబడి ఏఎన్ఎంల నిరసన

**ప్రభుత్వం పట్టించుకోకుంటే సమ్మె ఉధృతం చేస్తామని హెచ్చరిక**

**నవతెలంగాణ-సంగారెడ్డి**

సెకండ్ ఏఎన్ఎంలను రెగ్యులరైజ్ చేయాలని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సమ్మె ఏడో రోజుకు చేరింది. సమ్మెలో భాగంగా మంగళవారం ఒంటి కాలుపై నిలబడి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోయిని ప్రసాద్ మాట్లాడుతూ.. గత వారం రోజులుగా సెకండ్ ఏఎన్ఎంలు సమ్మె చేస్తున్నా.. ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నదని మండిపడ్డారు. ఏఎన్ఎంల సమస్యలు పరిష్కరించుకుంటే సమ్మెను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విజయ, పుణ్య వతి, యాదమ్మ, వినయ, అర్చన, రోజా సుజాత, మమత, అర్పణ తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజులంటే కేసీఆర్‌కు లెక్క లేదు



**నవతెలంగాణ-నార్సింగి**

కేసీఆర్ ప్రకటించిన జాబితాలో ముదిరాజ్ కులస్థులకు ఒక్క టికెట్టు కూడా ఇవ్వకపోవడం ధారుణమని మండల ముదిరాజు కులస్థులు మండిపడ్డారు. మండల కేంద్రం లో మంగళవారం వారు విలేకరులతో మాట్లాడుతూ 115 మందితో కూడిన జాబితాలో ఒక్క ముదిరాజ్ కులస్తుడు కూడా లేకపోవడం బాధాకరమన్నారు. అసెంబ్లీలో ముదిరాజ్‌ల గొంతు నొక్కడానికి కేసీఆర్ కుట్రలు పన్నుతున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన కులాన్ని లెక్క చేయకపోవడం శోచనీయమన్నారు.జరగబోయే సార్వత్రిక ఎన్నికలలో ముదిరాజులు రాష్ట్ర వ్యాప్తంగా ఒక్కటై బుద్ధి చెప్పాలని, కేసీఆర్ ప్రభుత్వాన్ని గద్దె దించి ఇంటికి పంపాలన్నారు. ఈ సమావేశంలో ముదిరాజ్ కులస్థులు బోళ్ళ శ్రీనివాస్, పోచమ్మల బిక్షపతి, కిష్టప్పగారి ఆంజనేయులు, గుర్రాల స్వామి, జెట్టి చంద్రం, కుక్కల రాములు, తాటికొండ సిద్ధిరాములు, గడ్డమీది నరసింహులు పాల్గొన్నారు.


# మెదక్ నవతెలంగాణ

3

బుధవారం 23 ఆగస్టు 2023


## వర్షానికి కూలిన ఇండ్లకు పరిహారం



**నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)**

గత నెల రోజుల క్రితం మండలంలో కురిసిన వర్షాలకు కూలిన ఇండ్ల ప్రభుత్వం నుంచి పరిహారం మంజూరైనట్టు మనోహరాబాద్ తహశీల్దార్ శ్రీనివాస్‌రావ్ పేర్కొన్నారు. మంగళవారం తహశీల్దార్ కార్యాలయంలో లింగారెడ్డిపేట గ్రామానికి చెందిన లబ్దిదారులకు రూ.3200 ల పరిహారాన్ని నాయకులు శివగోని పెంటాగౌడ్‌తో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా ఇండ్లు కూలిన వారికి ప్రభుత్వం నుంచి రూ.3200ల నష్ట పరిహారాన్ని అందజేసినట్టు తెలిపారు. లింగారెడ్డిపేట గ్రామంలో 7 ఇండ్లు కూలిపోగా వారికి రూ.3200ల చొప్పున ఏడుగురికి రూ.22.400ల పరిహారం మంజూరైనట్టు తెలిపారు. వారికి తహశీల్దార్ కార్యాలయంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ శ్రీకాంత్‌తో పాటు లబ్దిదారులు పాల్గొన్నారు.

# జిల్లాలో పీజీ,ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటుకు సీఎం హామీ ఇవ్వాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా బాధ్యులు జగన్

**నవతెలంగాణ-పాపన్నపేట**

సీఎం మెదక్ జిల్లాలో పీజీ, ఇంజనీరింగ్ కళాశాలలు మంజూరు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా బాధ్యులు జగన్ మంగళవారం అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేస్తామని చెప్పి ఇప్పటివరకు కూడా అమలు చేయకుండా విద్యార్థుల పొట్ట కోడుతున్నారని జగన్ ఆరోపించారు. పాపన్నపేట మండలంలోని జూనియర్ కళాశాలలో చదువుతూ పోరాడు చదువుకై పోరాడు అనే నినాదంతో విద్యార్థులతో సభ్యత్వ సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ. 23వ తేదీన మెదక్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ప్రారంభోత్సవానికి వస్తున్న సీఎం ఉన్నత విద్యా సంస్థలకు



శంకుస్థాపన చేయాలని డిమాండ్ చేశారు. మెదక్ జిల్లాలో 21 మండలాలకు ఇద్దరు ఎంఈఓలు ఉండడం వల్ల విద్యా వ్యవస్థ పూర్తిగా వెనుకబడుతుందన్నారు. జిల్లాలో కస్తూర్బా, రెసిడెన్షియల్, గురుకుల, సంక్షేమ హాస్టళ్ల సమస్యలు పరిష్కరించాలని కోరారు. హాస్టల్ విద్యార్థులకు పౌష్టికాహారం అందడం లేదని హాస్టల్ వార్డెన్లు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారన్నారు. అనంతరం మండల కమిటీని ఎన్నుకోవడం జరిగిందన్నారు. మండల అధ్యక్షుడు నరేందర్, కార్యదర్శి ఆదర్శ్ జిల్లా కేంద్రంలో పీజీ, ఇంజనీరింగ్ మెడికల్ కాలేజీలను ఏర్పాటు చేసే విధంగా చూడాలని లేని పక్షంలో మెదక్ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ముందు ఆందోళన చేపడుతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మాజీ మండల అధ్యక్షుడు అశోక్ మండల ఉపాధ్యక్షుడు నిఖిల్ సహాయ కార్యదర్శి చరణ్ నాయకులు వేణు రాజు విద్యార్థులు పాల్గొన్నారు.

## బీజేపి నుంచి బీఆర్ఎస్‌లో చేరిక

### పార్టీ బలోపేతానికి కృషి చేయాలి



**నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)**

బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మంత్రి తన్నీరు హరీష్‌రావ్ సూచించారు. మంగళవారం మండలంలోని లింగారెడ్డిపేట గ్రామానికి చెందిన పలువురు బీజేపి నాయకులు మంత్రి హరీష్‌రావ్ సమక్షంలో చేరారు. ఈ సందర్భంగా గజ్వేల్ నియోజక వర్గంలో ముఖ్యమంత్రి కేసీఆర్ చేపడుతున్న అనేక సంక్షేమ పథకాలకు ఇతర పార్టీల నాయకులు పార్టీలోకి చేరుతున్నట్టు తెలిపారు. ప్రతి ఒక్కరూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలలన్నారు. పార్టీలోకి వచ్చిన ప్రతి ఒక్కరికి మంచి గుర్తింపును ఇవ్వాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ చైర్‌పర్సన్ ర్యాకల హేమలత శేఖర్‌గౌడ్, మండల ఇంచార్జ్ కొట్టాల యాదగిరి, రాష్ట్ర నాయకులు బాషబోయిన చంద్రశేఖర్‌ముదిరాజ్, మండల పార్టీ అధ్యక్షులు పురం మహేశ్వర్ ముదిరాజ్, వైస్ ఎంపీపీ విఠల్‌రెడ్డి, మండల రైతు సమన్వయ సమితి కోఆర్డినేటర్ సుధాకర్‌రెడ్డి, కూచారం గ్రామ రమిటీ అధ్యక్షులు దాసరి నరేష్‌ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.


## అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఖబర్దార్



**నవ తెలంగాణ-టేక్మాల్**

పార్టీ అధిష్టానం నిర్ణయాల మేరకు పని చేస్తున్న మంత్రి తన్నీరు హరీష్ రావుపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకునేది లేదని టేక్మాల్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు భిక్షుల వీరప్ప అన్నారు. మంగళవారం టేక్మాల్ చౌరస్తా వద్ద మైనంపల్లి హనుమంతరావు దిష్టిబొమ్మను దహనం చేసిన అనంతరం ఆయన మాట్లాడారు. కేసీఆర్ అంతటివారే హరీష్ రావును ట్రిబుల్ షూటర్ అని పిలుస్తారన్నారు. అలుపెరుగని నాయకుడు మంత్రి హరీష్ రావుపై వ్యక్తిగత విమర్శలు చేయడం పార్టీ ధిక్కారంగా గుర్తించాలన్నారు. మచ్చలేని నాయకుడైన హరీష్ రావుపై దిగజారుడు మాటలు మాట్లాడితే ఉపేక్షించేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో నాయి కోటి భాస్కర్, శ్రీనివాస్, సాయిలు, చేతగిరికిష్టయ్య, వసీం, సలావుద్దీన్, సర్పంచ్ సత్యనారాయణ, కొండి శ్రీనులు ఉన్నారు

## ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డికి శుభాకాంక్షలు



**నవతెలంగాణ-నిజాంపేట**

మెదక్ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డికి నిజాంపేట మండల ఎంపీపీ దేశెట్టి సిద్ద రాములు, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కలిసి మిఠాయిలు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పద్మా దేవేందర్ రెడ్డికి మెదక్ నియోజకవర్గ టికెట్ కేటాయించినందుకు సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. రానున్న సార్వత్రిక ఎన్నికలలో లక్ష మెజార్టీతో పద్మాదేవేందర్ రెడ్డిని గెలిపిస్తామన్నారు. మెదక్ నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేశారని, ఇంకా అభివృద్ధి చేస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉచిత కరెంటు, కళ్యాణ లక్ష్మి రైతు బీమా, రైతు బంధు, దళిత బంధు, బీసీ బంధు, రజకులకు నాయి బ్రాహ్మణులకు, వారి షాపులకు ఉచిత కరెంటును ఇవ్వడం, లాంటి పథకాలను ప్రవేశపెట్టి దేశానికి ఆదర్శంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందన్నారు . ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, కల్వకుంట పిఏసిఎస్ చైర్మన్ అందే కొండల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## అర్హులైన వారందరికీ ప్రభుత్వ పథకాలు అందించాలి




**నవతెలంగాణ-పెద్ద శంకరంపేట**

అర్హులైన వారందరికీ దళిత బంధు గృహలక్ష్మి, బీసీ బందు తదితర పథకాలను ప్రభుత్వం అందించాలని పెద్ద శంకరంపేట మండల బీజేపీ అధ్యక్షుడు కోనం విట్టల్ అన్నారు. మంగళవారం పెద్ద శంకరంపేటలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మండల కార్యవర్గ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. బీజేపీ ప్రవాస్ యోజనలో భాగంగా నారాయణఖేడ్ నియోజకవర్గంలో బసవ కళ్యాణ్ ఎమ్మెల్యే శరణ్ షెల్గార్ పర్యటిస్తున్నారని బుధవారం పెద్ద శంకరంపేట బీజేపీ కార్యాలయంలో బూత్ స్థాయి కార్యకర్తలు నాయకులతో సమావేశం నిర్వహిస్తారని వివరించారు. ఎన్నికల సమయంలో బీఆర్ఎస్ ప్రభుత్వం, సీఎం కేసీఆర్ పలు కొత్త పథకాలను ప్రవేశపెడుతూ ప్రజలను మోసం చేయాలని చూస్తున్నారన్నారు. రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనకు చరమగీతం పాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల బీజేపీ నాయకులు శ్రవణ్ కుమార్, దమ్ము సాయిలు, కిషన్ కృష్ణ, సంగమేశ్వర్, సుధాకర్, రాజు కుమార్, విజయ్ కుమార్, అనిల్, సురేష్ భూషణ్ బాబు రాథోడ్ పాల్గొన్నారు.

## మోడీ మరోసారి పీఎం అవుతారు

### కర్ణాటక ఉడిపి ఎమ్మెల్యే సురేష్ శెట్టి



**నవతెలంగాణ-పాపన్నపేట**

మోడీ మరోసారి పీఎం అవుతాడని కర్ణాటక ఉడిపి ఎమ్మెల్యే సురేష్ శెట్టి అన్నారు. మంగళవారం పాపన్నపేట మండలంలోనీ వివిధ గ్రామాల్లో పర్యటించి గ్రామస్థాయిలో కేంద్ర ప్రభుత్వ పథకాలు అమలు తీరును ఆయన తెలుసుకున్నారు. ఏడుపాయల వన దుర్గమాతను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. జిల్లా ఉపాధ్యక్షుడు బి సత్యనారాయణ స్వగృహంలో అల్పాహారం ముగించుకున్న తర్వాత వివిధ గ్రామాలలో ప్రముఖులను కలిశారు. మండల బీజేపీ కార్యాలయంలో మండల అధ్యక్షులు వడ్ల సంతోష్ చారి ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ముఖ్య వక్తలు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ ఎలక్షన్లు సమీపిస్తున్న తరుణంలో ఏ విధంగా ముందుకు వెళ్లాలి, ఏ విధంగా నియోజకవర్గంలో శాసనసభ సీటు గెలవాలని అనే విషయంపై దృష్టి సారించాలన్నారు. ఇక్కడ కిందిస్థాయిలో ఉన్న పరిస్థితులను జాతీయ నాయకత్వానికి వివరిస్తానని సురేష్ శెట్టి పేర్కొనడం జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నందు జనార్దన్ రెడ్డి విశిష్ట అతిథిగా మెదక్ జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఉపాధ్యక్షులు సత్యనారాయణ ప్రధాన కార్యదర్శిలు సుధాకర్ రెడ్డి నల్లాల విజయ్ అసెంబ్లీ కన్వీనర్ ఎక్కల దేవి మధుసూదన్ పార్లమెంట్ విస్తారక్ రిషి నిజాంపేట జెడ్పిటిసి పంజా విజయ్ కుమార్, జిల్లా నాయకులు ఆకుల సుధాకర్, నారాయణ, మండల నాయకులు బిక్షపతి , భాగేష్ వడ్ల బాగేష్ ఓబీసీ మోర్చా అధ్యక్షులు నీరుడి సత్యనారాయణ గౌస్, రామచంద్ర, ప్రకాష్, నాయక్ నాయకులు అధ్యక్షులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ టికెట్ల కేటాయింపులో బీసీలకు అన్యాయం

- టీఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సాయి సమ్మర్



**నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)**

రాష్ట్ర జనాబాలో 60 శాతం ఉన్న బీసీలకు రాష్ట్ర ప్రభుత్వం టికెట్ల కేటాయింపులో పూర్తి అన్యాయం చేసిందని ఉస్మానియా యూనివర్సిటీ తెలంగాణ స్టూడెంట్స్ ఫెడరేషన్ కార్యదర్శి సాయి సమ్మర్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ జనాబాలో 60 శాతం ఉన్న బీసీలకు 20 శాతం సీట్లు కేటాయించి అర శాతం ఉన్న వెలమలకు 16 శాతం సీట్లను కేటాయించడం సిగ్గుచేటన్నారు. అలాగే అర శాతం ఉన్న వెలమలకు 16 శాతం, ఐదు శాతం ఉన్న రెడ్లకు 33 శాతం, 9 శాతం ఉన్న అగ్రకులాలకు 54 శాతం టికెట్లను కేటాయించడం ఎంత వరకు న్యాయమని విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీలో సామాజిక న్యాయం లేదన్నారు. బీఆర్ఎస్ పార్టీని బీసీలు ఎన్నటికి నమ్మరని ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ పుట్టి మునగడం ఖాయమని సయి సమ్మర్ పేర్కొన్నారు.

## కేసీఆర్ బహిరంగ సభను విజయవంతం చేయాలి


- ఎమ్మెల్యే మదన్ రెడ్డి, రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ సునీత రెడ్డి



**నవతెలంగాణ-నర్సాపూర్**

మెదక్‌లో బుధవారం నిర్వహించనున్న సీఎం బహిరంగ సభను విజయవంతం చేయాలని .ఎమ్మెల్యే మదన్ రెడ్డి, రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ సునీత రెడ్డిలు అన్నారు. మంగళవారం నర్సాపూర్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వారు విలేకరులతో మాట్లాడారు. బీఆర్ఎస్ రాష్ట్ర ప్రభుత్వ హాయంలో 9 సంవత్సరాల కాలంలో ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని ఎంతో అభివృద్ధి పథంలో నడిపించారన్నారు. సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో ప్రజా సంక్షేమ కార్యక్రమాలు రైతులకు రుణమాఫీ. రైతుబంధు రైతు బీమా పించన్లు, కళ్యాణ లక్ష్మి తదితర సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రజల్లో విశ్వాసం పొందారన్నారు. రానున్న ఎన్నికల్లో మళ్లీ సీఎం కేసీఆర్ విజయం సాధించి ముచ్చటగా మూడవసారి ముఖ్యమంత్రి అవుతారని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా 23న మెదక్‌లో నిర్వహించే కేసీఆర్ బహిరంగ సభకు నర్సాపూర్ నియోజకవర్గంలో నుంచి 40 వేల మంది జనాలను తరలించనున్నట్లు తెలిపారు. బీఆర్ఎస్ నాయకులు గ్రామాల నుంచి అధిక సంఖ్యలో ప్రజలను తరలించి సీఎం కేసీఆర్ బహిరంగ సభను విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్ర గౌడ్, జిల్లా కోఆప్షన్ సభ్యులు మన్సూర్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు అశోక్ గౌడ్,, పైడి శ్రీధర్ గుప్తా, ఆత్మ కమిటీ చైర్మన్ వెంకట్ రెడ్డి, పిఎసి ఎస్ చైర్మన్లు రాజు యాదవ్, వెంకట్రామిరెడ్డి, ఇన్‌చార్జిలు ఆదర్శ్ రెడ్డి,, పట్నం మాణిక్యం, మండల పార్టీ అధ్యక్షుడు భోగ చంద్రశేఖర్, కుమ్మరి నాగేష్,, ఆంజనేయులు గౌడ్, బిక్షపతి, నాయకులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం



**నవతెలంగాణ-తొగుట**

సమస్యలను ఎమ్మె ల్సీ రగోత్తం రెడ్డి దృష్టికి సమస్యలను తీసుకెళ్లి పరిష్కరించడానికి కృషి చేస్తామని పీఆర్టీయు రాష్ట్ర శాఖ బాద్యులు తెలిపారు. మంగళవారం పిఆర్టియు రాష్ట్ర ఆదేశానుసారం మండలంలో అన్ని పాఠశాలల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయుల, పాఠశాలలలో ఉన్న సమస్యలను తెలుసుకున్నామన్నారు. ఈ సమస్యలను ఎమ్మెల్సీ, జిల్లా కార్యవర్గం దృష్టి తీసుకువెళ్లి పరిష్కారం చేయడానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బాధ్యులు హనుమారెడ్డి, మల్లారెడ్డి, రమేష్ జిల్లా బాధ్యులు సురేందర్ రెడ్డి, రాంబాబు, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పి రామచంద్రారెడ్డి, ఎల్ కనక రెడ్డి పాల్గొన్నారు.


## సీసీరోడ్డు నిర్మాణానికి భూమిపూజ



**నవతెలంగాణ-కోహెడ**

మండలంలోని గుండా రెడ్డిపల్లి గ్రామంలో మంగళవారం సీసీ రోడ్డు పనులకు ఎంపీపీ కొక్కుల కీర్తి సురేష్ భూమిపూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆర్థికమంత్రి తన్నీరు హరీశ్‌రావు, ఎమ్మెల్యే వొడితెల సతీష్‌కుమార్‌ల సహకారంతో ఎంపీటీసీ సుతారి కణ్యాణి కనకయ్య సూచన మేరకు డీఎంఎఫ్టీ నుంచి 10 లక్షల నిధులు మంజూరైనట్లు తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో గ్రామాలు, మండలాలు అభివృద్ధి చెందుతున్నాయని, రాబోయే ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీ గెలుపొందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఓరుగంటి అశోక్‌రెడ్డి, ఉపసర్పంచ్ వార్డు సభ్యులు, గ్రామస్తులు, తదితరులు, పాల్గొన్నారు.

## బెక్కల్ శివాలి తండాలో సీత్ల భవాని పండగ



**నవతెలంగాణ-మద్దూరు :** దూల్మిట్ట మండలంలోని బెక్కల్ శివారు శివాలి తండాలో సీత్లా భవాని పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుడు లకావత్ దేవేందర్ నాయక్ మాట్లాడుతూ సీత్ల భవాని అంటే ఏడుగురు దేవతలు వారు మేరమ్మ, త్వళ్ల, సీత్ల, మంత్రల్, హింగ్ల, ధ్వాళ్ ఆంగళ్, కంకాళీ.దేవతలకు లంబాడ మహిళలు సాంప్రదాయ దుస్తులలో లంబాడ ఆటపాటలతో ఊరేగిస్తూ లంబాడల సాంప్రదాయ పద్ధతిలో ఉడికించిన వాసిడు నవధాన్యాలను ఉడకబెట్టి బెల్లంతో వండిన నైవేద్యమును వారు తీసుకువచ్చి ఈ ఏడుగురి దేవతలకు సమర్పిస్తారని ఆయన తెలిపారు. లకావత్ హరిలాల్ నాయక్ , వార్డు సభ్యులు దివ్య రమేష్ నాయక్ మాజీ సర్పంచ్ యాదగిరి నాయక్ మాజీ ఎంపీటీసీ భీక్య నాయక్, కిషన్ నాయక్ రెడ్యా నాయక్ లక్ష్మణ్ నాయక్ , హరి సింగ్ నాయక్ రూప్ల నాయక్ ,హున్య నాయక్,రాజు నాయక్ యూత్ సభ్యులు నరేష్ , సురేష్ , సుమన్, గణేష్, ప్రవీణ్, భీమా, మున, తండా వాస్తవ్యులు, మహిళలు పాల్గొన్నారు

## వాలీబాల్ రన్నర్ టీమ్ శివారు వెంకటాపూర్



**నవతెలంగాణ-మర్కుక్ :** గత రెండు రోజు లుగా గజ్వేల్ ఇండోర్ స్టేడియం వేదికగా వాలీ బాల్ అసోసియేషన్ గజ్వేల్ వారి ఆధ్వర్యంలో ఇషా ఫౌండే షన్ వారి సౌజన్యంతో జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలు నిర్వ హిస్తున్నారు. దాదాపు గజ్వేల్ నియోజకవర్గం నుంచి 40 జట్లు పాల్గొనగా మర్కుక్ మండలం నుంచే ప్రథమ ద్వితీయ స్థానాలు దక్కించుకున్నాయి. మంగళవారం శివారు వెంక టాపూర్ సర్పంచ్ పుట్ట మంజుల నర్సింలు, గెలుపొందిన క్రీడాకారులను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

## మంత్రికి మైనంపల్లి క్షమాపణ చెప్పాలి



**నవతెలంగాణ-దుబ్బాక రూరల్ :** మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు మంత్రి హరీశ రావుకు భేషరతుగా క్షమాపణలు చెప్పాలని పెద్దగుండవెళ్లి బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు మల్లుగారి ప్రేమ్ కుమార్ అన్నారు. దుబ్బాక మండల కేంద్రంలో వారు మంగళవారం విలేఖర్లతో మాట్లాడారు. మంత్రి మైనంపల్లి పై చేసిన అనుచిత వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. మైనంపల్లి హనుమంతరావు మంత్రి హరీశ్ రావుపై ఇష్టం వచ్చినట్లు మాట్లాడడం సరికాదన్నారు. ఆయనకు పార్టీ, రాజకీయ క్రమ శిక్షణ తెలియదని ఎద్దేవా చేశారు. పార్టీ ఎదగడానికి, పార్టీ అభివృద్ధికి మంత్రి హరీష్ రావ్ ఎంతో కృషి చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో హరీశ్ రావు ఎక్కడ పోటీ చేసినా లక్ష మెజారిటీ సాధిస్తారన్నారు. మైనంపల్లి హన్మంతరావుపై పార్టీ క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ అధిష్టానాన్ని కోరారు.

## పాల ఉత్పత్తిపై రైతులకు అవగాహన సదస్సు



**నవతెలంగాణ-నిజాంపేట్**

మండల పరిధిలోని నస్కల్ గ్రామంలో మంగళవారం కరీంనగర్ డైరీ పాల ఉత్పత్తిదారుల కంపెనీ ఆధ్వర్యంలో రైతులకు గేదెల పెంపకం పాల ఉత్పత్తిపైన అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో పాల ఉత్పత్తి కంపెనీ డిడి డాక్టర్ జయకర్ మాట్లాడుతూ పశువుల పెంపకంలో రైతులు మెలకువలు పాటించి పాల ఉత్పత్తిని పెంపొందించుకోవాలని దానికి తోడు సంబంధిత గేదెల పైన ఆవుల పైన ఇన్సూరెన్స్ రూపంలో చెల్లిస్తామని రైతుకు వాటికి సంబంధించిన లోను సదుపాయాలు ఉంటాయని కూడా తెలిపాడు. పాల ఉత్పత్తిని ఏ విధంగా అలవర్చాలి గేదెల పెంపకాన్ని వాటికి సంబంధించిన పోషణ పరమైన కేంద్రాలను ఎంపిక చేసుకుని పాల రవాణా చేయడం గేదెలు ఆవులు పెంపకం ఏ రకం జాతిని ఏ విధంగా పోషించాలని అంశాలపైన సుదీర్ఘంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ డైరీ పాల ఉత్పత్తి మేనేజర్ సాయికుమార్ అసిస్టెంట్ మేనేజర్ రాజా గౌడ్, సూపర్వైజర్ ప్రవీణ్ మనోజ్ వెంకట్ రెడ్డి, సొసైటీ అధ్యక్షులు రజిత డైరెక్టర్లు సంతోషా లావణ్య సుమలత లలితతో పాటు రైతులు లక్ష్మా గౌడ్, రాజయ్య వేణు అంజయ్య స్వామి దుర్గయ్య ఇస్రాఫీల్ మైముద్ సంతోష్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.


## పల్లె ప్రకృతి వనాలను పరిశీలించిన జెడ్పీ సీఈవో



**నవతెలంగాణ-మద్దూరు**

దూల్మిట్ట మండలంలోని కొండాపూర్ దుబ్బ తండ గ్రామపంచాయతీలోని రికార్డులను.నర్సరీ. పల్లె ప్రకృతి వనాన్ని. క్రీడా ప్రాంగణాన్ని. స్మశాన వాటికలను జడ్పీ సీఈవో రమేష్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సరీల ఏర్పాటు పల్లె ప్రకృతి వనాలు అభివృద్ధి చెందాయన్నారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శుల రెగ్యులరైజేషన్ కోసం వారి పని దినంపై పరిశీలించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్, ఎంపీఓ ఖాజా మొయినుద్దీన్, సర్పంచులు రేణుక శ్రీనివాస్,రేఖ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.


## ఉరి వేసుకుని యువకుడు ఆత్మహత్య



**నవతెలంగాణ-కొండపాక**

కొండపాక మండలం అంకిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన మెర్గోజు కృప చరణ్ (26) మంగళవారం ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన కృప చరణ్ సిద్దిపేటలో ప్రేమ్ వర్క్ షాపు నిర్వహిస్తున్నాడు. తండ్రి చంద్రమౌళి సంవత్సరం క్రితం మృతి చెందాడు. తండ్రి చేసిన అప్పులతో పాటు తాను నడిపిస్తున్న దుకాణం సరిగా నడవక అప్పులయ్యాయి. సుమారు పది లక్షల వరకు అప్పులు పెరగడంతో కలత చెందిన ఆయన ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. త్రీ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.


## దోమల నివారణకు ప్రత్యేక చర్యలు



**నవతెలంగాణ- దుబ్బాక**

దుబ్బాక పురపాలిక పరిధిలోని ధర్మాజీపేట 8వ వార్డులో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా దోమల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టడం జరిగిందని వార్డ్ కౌన్సిలర్ దుబ్బాక బాలకృష్ణ గౌడ్ తెలిపారు. మంగళవారం ధర్మాజీపేట 8వ వార్డులో ఖాళీ స్థలాలు, మురికి కాలువల్లో యాంటీ లార్వా మందును పిచికారి చేయడం జరిగిందన్నారు. వార్డు ప్రజలు మురికి కాలువలు, ఖాళీ స్థలాల్లో చెత్తను వేయొద్దన్నారు. మున్సిపాలిటీకి చెందిన చెత్త సేకరణ వాహనానికి మాత్రమే అందించాలని కోరారు. మున్సిపల్ సిబ్బంది పలువురున్నారు.


## ప్రతి ఒక్కరు ఓటుహక్కును వినియోగించుకోవాలి



**నవతెలంగాణ-వర్గల్**

మండలంలోని వివిధ గ్రామాలలో 2023 సంవత్సరం నూతన ఓటర్ల జాబితాను విడుదల చేసినట్లు గిర్దావర్ నాగరాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ప్రతి గ్రామంలో గ్రామ పంచాయతీల వద్ద ఓటర్ల జాబితాను అందుబాటులో ఉంచామన్నారు. జాబితాలో పేర్లు లేని వారు, 18 సంవత్సరాల వయస్సు నిండిన వారు నూతనంగా ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ ఓటు హక్కు దరఖాస్తు సెప్టెంబర్ 19వ తేది వరకు చివరి తేదీ ఉన్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరు ఓటును పొంది, ఓటు హక్కుని వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచులు, గ్రామస్తులు పాల్గొన్నారు.


## మండలంలో పర్యటించిన అడిషనల్ కలెక్టర్



**నవతెలంగాణ-ములుగు**

స్వచ్ఛ సర్వేక్షన్‌లో భాగంగా అడిషనల్ కలెక్టర్ గరీమ అగ్రవాల్ మండల పరిధిలోని జప్తి సింగయి పల్లి, నాగిరెడ్డిపల్లి గ్రామాలలో పర్యటించారు. ఆమె పల్లె ప్రకృతి వనం వైకుంఠధామం, డంపు షెడ్డు అన్ని గ్రామ పంచాయతీ రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ దేవేందర్ రెడ్డి సర్పంచ్ కొండల్ రెడ్డి సెక్రటరీ దీప్తి పంచ కొండల్ వార్డ్ మెంబర్లు పాల్గొన్నారు.

## సీపీ గెట్‌లో గజ్వేల్ విద్యార్థికి రాష్ట్ర స్థాయి 8వ ర్యాంక్



**నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్**

గజ్వేల్ ప్రభుత్వ మహిళా కాలేజీలో బీఎస్సీ ఎంపీసీఎస్ చదువుతున్న సిరిజా రెడ్డి సీపీ గెట్ 2023 భౌతిక శాస్త్ర విభాగంలో రాష్ట్ర స్థాయిలో 8వ ర్యాంక్ ను సాధించిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఉమా శశి అన్నారు. మంగళవారం విద్యార్థిని సిరిజా రెడ్డికి కళాశాల ప్రిన్సిపల్ పి.వి ఉమాశశి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత చదువులు చదివినప్పుడే తల్లిదండ్రులకు, కాలేజీకి మంచి పేరు వస్తుందన్నారు. విద్యార్థులలో ఉన్న నైపుణ్యతను వెలికి తీసేందుకు ఎంట్రన్స్ టెస్టులు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ప్రతి ఒక్కరూ సిరిజా రెడ్డిని ఆదర్శంగా తీసుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో భౌతిక శాస్త్ర అధ్యాపకులు పి.సౌజన్య, సుమలతతో పాటు మిగతా అధ్యాపకులు అందరూ సిరిజకు అభినందనలు తెలుపుతూ తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు.

# మైనంపల్లి హనుమంతరావు దిష్టిబొమ్మ దహనం







**నవతెలంగాణ-మద్దూరు**

మంత్రి తన్నీరు హరీష్‌రావుపై మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు చేసిన వ్యాఖ్యలకు నిరసనగా మద్దూరు బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మేక సంతోష్ కుమార్, వైస్ ఎంపీపీ మలిపెద్ది సుమ మల్లేశం ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద మైనంపల్లి దిష్టిబొమ్మను దహనం చేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర పార్టీ ఏర్పాటు నాటి నుంచి నేటి వరకు బీఆర్ఎస్ పార్టీలోనే ఉంటున్న మంత్రి హరీష్ రావుపై మైనంపల్లి హనుమంతరావు చేసిన వ్యాఖ్యలు సరైంది కాదన్నారు. ఇప్పటికైనా మైనంపల్లి వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని హరీష్ రావుకు క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో మైనంపల్లి ఇంటిని ముట్టడిస్తామని హెచ్చరించారు. అదేవిధంగా సీఎం కేసీఆర్, మంత్రి హరీష్ రావులు జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డికి జనగాం ఎమ్మెల్యే టికెట్ ఇస్తే మూడోసారి భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని వారన్నారు. మద్దూరు ఎంపీపీ బద్దిపడగ కృష్ణారెడ్డి జనగాం ఎమ్మెల్యే టికెట్ ముత్తిరెడ్డి కాకుండా వేరే వాళ్లకు వస్తదని గ్రామ శాఖ అధ్యక్షులను సర్పంచ్‌లను ఎంపీటీసీలను ప్రలోభ పెడుతున్నాడన్నారు. ఎన్ని ప్రలోభాలు పెట్టినా గ్రామ శాఖ అధ్యక్షులు సర్పంచులు ఎంపీటీసీలు ఎవరు అతని దగ్గరకు పోవడం లేదన్నారు. జనగామ ఎమ్మెల్యే టికెట్ ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డికి వచ్చేది ఖాయమని, కార్యకర్తలు ఎవరు అభద్రత భావానికి గురి కావద్దన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు కర్రే అరుణ, బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు మంద సుమన్, సర్పంచులు సుందరగిరి స్రవంతి పరశురాములు గౌడ్, బొల్లు కృష్ణవేణి చంద్రమౌళి, జీడి కంటి సుదర్శన్, బీఆర్ఎస్ జిల్లా నాయకులు నారోజు శ్రీనివాస్, కొమురవెల్లి దేవస్థానం డైరెక్టర్లు కాసర్ల కనకరాజు, చెట్కూరి తిరుపతి , కో ఆప్షన్ మెంబర్ ఎండి జిలాని, గ్రామ శాఖ అధ్యక్షులు నంద శీను, దామెర మల్లేశం, చెవిటి మహేష్, శ్రీనివాస్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు నీలా బాలకృష్ణ, బూరుగు నర్సింలు, దీప్లా నాయక్, ప్రభాకర్, బోయిని మనోహర్, తదితరులు పాల్గొన్నారు


**నవతెలంగాణ-కోహెడ**

మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద మంగళవారం బీఆర్ఎస్ పార్టీ మండల నాయకుల ఆధ్వర్యంలో మైనంపల్లి హనుమంతరావు దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మంత్రి తన్నీరు హరీశ్‌రావుపై అనుచిత వాఖ్యలు చేసిన మైనంపల్లి హనుమంతరావు వెంటనే క్షమపణ చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర అభివృద్ధికి ఎంతగానో తోడ్పడుతున్నారని అలాంటి వ్యక్తిపై అనుచిత వాఖ్యలు చేయడం పట్ల మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కర్ర శ్రీహరి, పార్టీ మండల అధ్యక్షులు ఆవుల మహేందర్, జెడ్పీటీసీ నాగరాజు శ్యామల మధుసూదన్‌రావు, సీనియర్ నాయకులు కర్ర రవీందర్, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు జాగిరి కుమారస్వామి, మాజీ జెడ్పిటిసి పొన్నాల లక్ష్మయ్య, కోఆప్షన్ సభ్యులు అబ్దుల్ ఖదీర్, నాయకులు ఇప్పలపల్లి కృష్ణమూర్తి, అబ్దుల్ రహీం, తిప్పారపు నాగరాజు, పొన్నం అంజయ్య బండమీది రాజమౌళి, పాము శ్రీకాంత్, ముప్పిడి శ్రీనివాస్‌రెడ్డి, బాపురెడ్డి బోలుమల ఎల్లయ్య, పిల్లి సంపత్‌కుమార్, నాగు మల్లయ్య, అన్నబోయిన బిక్షపతి, గుండ మల్లేశం, బత్తిని తిరుపతి, ముంజ శ్రీనివాస్, కొత్తూరి రాజేందర్, ఆవుల చిన్నమహేందర్, బీఆర్ఎస్ పార్టీ యువత ఉపాధ్యక్షులు తోట రాజ్‌కుమార్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు వేల్పుల శంకర్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్**

మంత్రి తన్నీరు హరీష్ రావుపై అనుచిత వ్యాఖ్యలు చేసిన మైనంపల్లి హనుమంతరావు దిష్టిబొమ్మను హుస్నాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో మంగళవారం బీఆర్ఎస్ నాయకులు దహనం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మైనంపల్లి వెంటనే హరీష్ రావుకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. హరీష్ రావు పట్ల అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకునేది లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మున్సిపల్ చైర్మెన్ ఆకుల రజిత వెంకన్న, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎడబోయిన రజిని తిరుపతిరెడ్డి, ఎంపీపీలు లకావత్ మానస సుభాష్, మాలోతు లక్ష్మీ బీలు నాయక్, జెడ్పీటీసీ భూక్య మంగ, మండల అధ్యక్షుడు వంగ వెంకట్రామిరెడ్డి, పట్టణ అధ్యక్షుడు అన్వర్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు ఎంపీటీసీలు పాల్గొన్నారు.

## హరీశ్ రావుపై విమర్శలు చేస్తే సహించేది లేదు



**నవతెలంగాణ-మర్కుక్**

మంత్రి హరీశ్ రావుపై మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు విమర్శలు చేయడం పలికిమాలిన చర్య అని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సిహెచ్.రాజేశ్వరరావు (రాజు రావు) మండిపడ్డారు. మంగళవారం ఆయన 'నవతెలంగాణ'తో మాట్లాడుతూ స్వంత పార్టీలో ఉంటూ విమర్శలు చేయడం సిగ్గుచేటన్నారు. మెదక్, ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు మైనంపల్లి ఏం అభివృద్ధి చేశాడని ప్రశ్నించారు. మోసం చేసే నైజం మైనంపల్లిద్దని ఎద్దేవా చేశారు. మంత్రి హరీశ్ రావుకు రాజకీయంగా ప్రజల్లో వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేకే విమర్శలకు పాల్పడ్డారన్నారు. ఇలాంటి విమర్శలు చేస్తే తెలంగాణ ప్రజలు సహించేది లేదన్నారు.

## ఇంటింటికీ మొక్కల పంపిణీ



**నవతెలంగాణ-గజ్వేల్**

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని 12వ వార్డులో మంగళవారం హరితహారంలో భాగంగా స్థానిక కౌన్సిలర్ అత్తెల్లి శ్రీనివాస్ గుప్త ఆధ్వర్యంలో ఇంటింటికీ మొక్కలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ శ్రీనివాస్ గుప్త మాట్లాడుతూ సీఎం కేసీఆర్ నేతృత్వంలో హరితహారం నిర్వహణతో తెలంగాణలో హరిత విప్లవం మొదలైందని పర్యావరణ పరిరక్షణకు చెట్లు దోహదపడతాయని ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని పరిరక్షించాలని సీఎం కేసీఆర్ మంత్రి హరీష్ రావు ఆదేశాల మేరకు హరితహారం కార్యక్రమం ఒక పండుగలా ఒక ఉద్యమంలా సాగుతుందన్నారు. ప్రతి ఇంటింటికి వెళ్లి మొక్కలు పంపిణీ చేస్తూ వాటి ప్రాముఖ్యత తెలిపారు. సీఎం కెసిఆర్ ముందు చూపుతో హరితహారం కార్యక్రమం తీసుకురావడంతో తెలంగాణలో ఎక్కడ చూసినా పచ్చని చెట్లతో వాతావరణం ఆహ్లాదకరంగా మారిందని ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని రక్షించాలని అన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన డిప్యూటీ కలెక్టర్



**నవతెలంగాణ-వర్గల్**

మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జిల్లా డిప్యూటీ కలెక్టర్ గరిమ అగ్రవాల్ సందర్శించి మంగళవారం రోజున జరిగే ఆరోగ్య మహిళా క్లినిక్ నందు మహిళలను పరామర్శించి వారి యొక్క ఆరోగ్య పరిస్థితిని మరియు ల్యాబ్ విస్తృత గురించి అడిగి తెలుసుకున్నారు. మహిళలకు ప్రత్యేక సేవలను గురించి వివరించి, ఆస్పత్రి భవన నిర్మాణం గురించి చర్చించారు. ఈ సందర్భంలో ఎంపీపీ జాలిగామ లత ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రజిని, డిప్యూటీ డిఎంహెచ్ఓ, డాక్టర్ శ్రీనివాస్, ఎంపీడీవో మేరీ స్వర్ణ కుమారి, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ హరిత ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మైసంపల్లి హనుమంతరావు దిష్టిబొమ్మ దహనం



**నవతెలంగాణ-చేర్యాల**

మంత్రి హరీశ్‌రావుపై మల్కాజ్గిరి ఎమ్మెల్యే మైసంపల్లి హనుమంతరావు చేసిన అభ్యంతరకర వ్యాఖ్యలను నిరసిస్తూ మంగళవారం చేర్యాల మండల కేంద్రంలోని పాత బస్టాండ్ వద్ద బీఆర్ఎస్ శ్రేణులు మైసంపల్లి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ నేత హరీశ్‌రావుపై అడ్డగోలుగా మాట్లాడితే సహించేది లేదని హెచ్చరించారు. కార్యక్రమంలో పార్టీరాష్ట్ర నాయకులు ముస్త్యాల బాల నర్సయ్య, మండలపట్టణ అధ్యక్షులు అనంతుల మల్లేశం,ముస్త్యాల నాగేశ్వరరావు, చేర్యాల మున్సిపల్ వైస్ చైర్మన్ నిమ్మ రాజీవ్ రెడ్డి,చేర్యాల వైస్ ఎంపీపీ తాండ్ర నవీన్ రెడ్డి, కౌన్సిలర్లు మంగోలు చంటి, ఆడెపు నరేందర్, పచ్చిమడ్ల సతీష్ గౌడ్, రైతు బంధు జిల్లా సమితి సభ్యులు అంకుగారి శ్రీధర్ రెడ్డి, సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షుడు పెడతల ఎల్లారెడ్డి, వీరన్నపేట సర్పంచ్ కొండపాక భిక్షపతి, కొమురవెల్లి దేవస్థానం కమిటీ డైరెక్టర్లు కొంగరి గిరిధర్, పచ్చిమడ్ల సిద్ధి రాములు గౌడ్, సోషల్ మీడియా మండల కన్వీనర్ తాటికొండ సదానందం,చింతల పరశురాములు, రావుల ఉమేష్ గౌడ్, యూత్ చేర్యాల పట్టణ అధ్యక్షులు యాట భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి హరీశ్‌రావు గురించి మాట్లాడే హక్కు లేదు



**నవతెలంగాణ-కొండపాక**

ప్రజా సంక్షేమమే ధ్యేయంగా రోజుకు పద్దెనిమిది గంటలు పనిచేస్తున్న మంత్రి హరీశ్‌రావు గురించి మాట్లాడే హక్కు మైనంపల్లి హనుమంతరావుకు లేదని ఐఈసీఎస్ ఫ్లోర్ కౌన్సిల్ మెంబర్ కోల సద్గుణ హేలపాన్నారు. మంగళవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ మంత్రిపై మైనంపల్లి హనుమంతరావు చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. స్వార్థ రాజకీయాలకు పాల్పడుతున్న మైనంపల్లికి ప్రజలు తగిన బుద్ధి చెబుతారన్నారు. ఇంకోసారి నోరు జారితే మహిళలు తరిమి తరిమి కొట్టడానికి సిద్ధంగా ఉన్నారన్నారు.

## పలువురికి ఇంద్రమ్మ తోబుట్టు బాండ్ల అందజేత



**నవతెలంగాణ-దుబ్బాక**

టీపీసీసీ అధికార ప్రతినిధి, ప్రచార కమిటీ సభ్యులు కత్తి కార్తీక గౌడ్ నేతృత్వంలో కార్తీక ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం పలువురికి 'ఇంద్రమ్మ తోబుట్టు' ఫిక్స్ డిపాజిట్ బాండ్లను అందజేశారు. దుబ్బాక పురపాలిక కేంద్రంలోని 13వ వార్డుకు చెందిన ఇస్తారిగల ఉమాదేవి అంజనేయులు,14 వార్డుకు చెందిన దొమ్మాట అంజమ్మ స్వామి,19 వార్డుకు చెందిన ఆజ్జ స్వేత అర్జున్ దంపతులకు,మండల పరిధిలోని చీకోడ్ గ్రామానికి చెందిన వల్లంపల్లి లావణ్య శ్రీధర్,రాజక్కపేట గ్రామానికి చెందిన కొరివి శిరీష పరశురాములు దంపతులకు రూ.5 వేల ఫిక్స్ పోస్టల్ డిపాజిట్ బాండ్ ను కార్తీక ఫౌండేషన్ సభ్యులు అందజేశారు.అలాగే పురపాలిక పరిధిలో చెల్లాపూర్ 2 వ వార్డులో అనారోగ్యంతో మరణించిన తుమ్మ మల్లయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. నాయకులు కొత్త దేవిరెడ్డి,బాల్ రెడ్డి, మిద్దె భూపాల్ రెడ్డి, ఆకోళ్ గౌడ్,వడ్లె సాయితేజ గౌడ్,యాదగిరి, మల్లేశం,ఎల్లం పలువురున్నారు.

## మాజీ డిప్యూటీ సీఎంను కలిసిన చెరుకు శ్రీనివాస్ రెడ్డి



**నవతెలంగాణ-తొగుట**

జాతీయ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ కమిటీ శాశ్వత ఆహ్వానితులుగా ఎన్నికైన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ డిప్యూటీ సీఎం దామోదర్ రాజనర్సింహను చెరుకు శ్రీనివాస్ రెడ్డి మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. శాలువాతో సత్కరించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

## నేడు నియోజకవర్గ కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం

**నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్**

హుస్నాబాద్ మండల కేంద్రంలోని కేదీర్ గార్డెన్లో బుధవారం హుస్నాబాద్ నియోజకవర్గ స్థాయి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం బుధవారం నిర్వహిస్తున్నామని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బంక చందు తెలిపారు. ఈ సమావేశానికి ఏఐసీసీ సెక్రటరీ శ్రీహర్ష తిలక్ , కరీంనగర్ మాజీ పార్లమెంట్ మెంబర్ పొన్నం ప్రభాకర్, పీసీసీ ఉపాధ్యక్షులు దొమ్మటి సాంబయ్య, హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే అలిగి రెడ్డి ప్రవీణ్ రెడ్డి, సిద్దిపేట జిల్లా అధ్యక్షులు తూముకుంట నర్సారెడ్డి, కరీంనగర్ జిల్లా అధ్యక్షులు కవ్వంపల్లి సత్యనారాయణ, హనుమకొండ జిల్లా అధ్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి హాజరవుతారని పేర్కొన్నారు. నియోజకవర్గ స్థాయి సమావేశానికి పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరు కావాలన్నారు.

## క్రైం రేట్ తగ్గించడానికి చర్యలు తీసుకోవాలి

- గజ్వేల్ పోలీస్‌స్టేషన్ ను సందర్శించిన సీపీ



**నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్**

ప్రతి పోలీస్ అధికారి క్రైమ్ రేట్ తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలని సిద్దిపేట పోలీస్ కమిషనర్ ఎన్.శ్వేత అన్నారు. మంగళవారం గజ్వేల్ పోలీస్ స్టేషన్ సందర్శించారు. ఆనంతరం గజ్వేల్ ఏసీపీ రమేష్, గజ్వేల్ సిఐ జాన్ రెడ్డి సిపి కి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సీపీ ఎన్.శ్వేత మాట్లాడుతూ పోలీస్ అధికారులు సిబ్బంది ఇన్వెస్టిగేషన్ వ్యవస్థను మెరుగుపరుచుకోవాలని సూచించారు. ప్రొయాక్టివ్ పోలీసింగ్ పై దృష్టి సారించాలని తెలిపారు. రాత్రి సమయంలో పెట్రోలింగ్ బ్లూ కోల్ట్స్ విధులు సమర్థవంతంగా నిర్వహించాలని పేర్కొన్నారు. పెరుకోవరంలో ఉన్న కేసులను త్వరగా చేదించాలన్నారు.ఫంక్షనల్ వర్టికల్ వారిగా సిబ్బందిని అధికారులను నియమించడం జరిగిందన్నారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా పోలింగ్ స్టేషన్లను తనిఖీ చేయాలని అధికారులకు సూచించారు. ప్రజల సమస్యలు తీర్చడానికి ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవలు అందించాలన్నారు. ఫిర్యాదు దారులతో మర్యాదగా మాట్లాడి వారి సమస్యల ఆడిగి తెలుసుకొని చట్ట ప్రకారం సేవలు అందించాలన్నారు. రౌడీలు, కేడీలు, సస్పెక్ట్, సంఘ విద్రోహ శక్తులపై నిరంతరం నిఘా ఉంచి, వారి కదలికలను గమనించాలన్నారు. గ్రామ పెట్రోలింగ్ అధికారులు పాత నేరస్తులను తనిఖీ చేయాలని తెలిపారు. విధినిర్వహణలో రోల్ క్లారిటీ, గోల్ క్లారిటీ ప్రతి ఒక్కరికి తెలిసి ఉండాలని సూచించారు. ప్రతి వార్డు పోలీస్ ఆఫీసర్ వారంలో రెండు మూడు సార్లు సంబంధిత వార్డులను, గ్రామాలను సందర్శించి ప్రజలకు ఉన్న సమస్యలపై ఆరా తీయాలన్నారు. సైబర్ నేరాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. సిసిటిఎన్ఎస్ (క్రైమ్ మరియు క్రిమినల్ ట్రాకింగ్ నెట్ వర్క్%% సిస్టం) లో ప్రతి దరఖాస్తులను, ఎఫ్.ఐ.ఆర్ లను, సిడిఎఫ్, పార్ట్-1, పార్ట్-2 రిమాండ్ కేస్, ఛార్జ్ షీట్, కోర్టు డిస్పోజల్ ఆన్లైన్ లో ప్రతి రోజు ఎంటర్ చేయాలని ఆదేశించారు. అధికారులు సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహించి క్రైమ్ రేటు తగ్గించాలన్నారు.ఈ కార్యక్రమంలో గజ్వేల్ ఏసీపీ రమేష్, గజ్వేల్ పట్టణ సీఐ జాన్ రెడ్డి, ఆదనపు సీఐ రంగాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో వెల్కటూర్ సర్పంచ్ మృతి

**నవతెలంగాణ-అక్కన్నపేట**

సిద్దిపేట అక్కన్నపేట మండలం వెల్కటూర్ గ్రామ సర్పంచ్ మల్లమారి ఎల్లవ్వ(63) అనారోగ్యంతో మృతి చెందిన సమాచారం మంగళవారం సాయంత్రం బోయి చేసుకుంది. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం ఎల్లవ్వ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం చేరి సాయంత్రం మృతి చెందినట్లు తెలిపారు. గ్రామ సర్పంచ్ మృతి పట్ల స్థానిక ఎంపీటీసీ ప్రజా ప్రతినిధులు సంతాపం ప్రకటించారు.

# ప్రజా ఆశీర్వాదం కోసం ఏడోసారి

- ఆరుసార్లు అద్భుతమైన విజయాలు
- హరీశ్‌రావుకు ఈసారి ఎంత మెజార్టీ?



**నవతెలంగాణ-సిద్దిపేట**

ఆర్థిక, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీశ్ రావు ఏడోసారి ఎమ్మెల్యేగా గెలుపు కోసం ప్రజల ఆశీర్వాదం పొందడానికి సిద్ధమవుతున్నారు. ఎపుడు పోటీ చేసినా ప్రతి ఎన్నికల్లో తన మెజార్టీని పెంచుకుంటూ పోయారు. ప్రత్యర్థుల కు డిపాజిట్లు లేకుండా, తన విజయ ఢంకాలు మోగిస్తు వచ్చారు. ఈసారి కూడా సిద్దిపేట అసెంబ్లీ నుంచి హరీశ్‌రావు పోటీ చేస్తుండటంతో ఆయన మెజార్టీ పైనే నియోజకవర్గమంతా చర్చించుకుంటున్నారు. సీఎం కేసీఆర్ తర్వాత సిద్దిపేట శాసన సభ స్థానానికి 2004 అక్టోబర్లో జరిగిన ఉప ఎన్నికల్లో పోటీ చేసి 24827 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. 2008లో జరిగిన ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిపై 58935 ఓట్లతో రికార్డు స్థాయి మెజార్టీతో గెలుపొందారు. 2009లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో 64014 ఓట్లతో గెలిచారు. 2010 మొదట్లో యు.పి.ఎ ప్రభుత్వం 2009 డిసెంబర్ 9 లో ప్రకటించిన తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియ నిర్ణయాన్ని వెనుకకు తీసుకున్నందున నిరసనగా ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేశారు. 2010లో జరిగిన ఉప ఎన్నికల్లో 95858 ఓట్లతో రాష్ట్రంలోనే అత్యధిక మెజార్టీతో గెలుపొందిన 2009 లో వై.యస్.రాజశేఖరరెడ్డి పులివెందుల నియోజక వర్గంలో సాధించిన 68,681 ఓట్ల రికార్డును తిరగరాశారు. 2014లో తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడ్డాక జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో సిద్దిపేట నియోజకవర్గం నుంచి 93328 ఓట్ల మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలిచి, ముఖ్యమంత్రి కేసీఆర్ మంత్రివర్గంలో నీటి పారుదల, మార్కెటింగ్, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వహించారు. 2018 లో అసెంబ్లీకి జరిగిన ముందస్తు ఎన్నికల్లో సిద్దిపేట నియోజకవర్గం నుంచి 1,18,699 ఓట్లతో రికార్డు మెజార్టీతో విజయం సాధించి, 2019 సెప్టెంబర్ 8న ముఖ్యమంత్రి కేసీఆర్ మంత్రివర్గంలో ఆర్థిక శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టారు. హరీష్ రావుకు ఆరోగ్యశాఖ మంత్రిగా అదనపు బాధ్యతలు అప్పగిస్తూ ప్రభుత్వం 2021, నవంబరు 9న బాధ్యతలు చేపట్టారు....2023 లో జరిగే ఎన్నికల కు సిద్దిపేట అభ్యర్థి గా మరోసారి ఆయనే ఎన్నికలకు సిద్ధమవుతున్నారు. సిద్దిపేట నియోజకవర్గంలో మొత్తం 2,23,960 మంది ఓటర్లు ఉన్నారు. ఈసారి లక్ష 50 వేల మెజార్టీ లక్ష్యంగా బరిలో దిగుతున్నట్టు బి ఆర్ ఎస్ శ్రేణులు చెబుతున్నారు. ఆయన మెజార్టీ , విజయం పరంపర ఎలా ఉంటుందో వేచి చూడాల్సిందే.

## సెంట్ జోసెఫ్ స్కూల్‌లో మైనర్ డ్రైవింగ్‌పై అవగాహన



**నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్**

మైనర్ డ్రైవింగ్ చేస్తే చట్ట ప్రకారం కేసులు నమోదు చేస్తామని గజ్వేల్ ట్రాఫిక్ సీఐ తిరుపతి అన్నారు. మంగళవారం గజ్వేల్ సెంట్ జోసెఫ్ స్కూల్ లో మైనర్ డ్రైవింగ్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రాఫిక్, రోడ్డు నిబంధనలు పాటిస్తే 50 శాతం రోడ్డు ప్రమాదాలు తగ్గించవచ్చన్నారు. పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు మైనర్ డ్రైవింగ్ ట్రాఫిక్ నిబంధనల గురించి అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. విద్యార్థి దశ నుండి ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే ప్రమాదాలు నివారించవచ్చని సూచించారు. మైనర్లు ఎట్టి పరిస్థితిలో వాహనాలు నడపవద్దని తెలిపారు. కారణము లేని మరణం ఒక రోడ్డు ప్రమాదం మాత్రమేనన్నారు. వాహనదారులు తప్పకుండా రోడ్డు నిబంధనలు, ట్రాఫిక్ నిబంధనలు పాటించి రోడ్డు ఇరువైపులా ఏర్పాటుచేసిన సైనింగ్ బోర్డ్ సూచనలు సలహాలు పాటించాలన్నారు. సేఫ్టీ గా డ్రైవింగ్ చేసి క్షేమంగా గమ్యస్థానానికి చేరుకోవాలని సూచించారు. వేగంగా వెళ్లే వాహనానికి, సాధారణ స్పీడ్ తో వెళ్లే వాహనానికి తేలిక 15 నిమిషాలు మాత్రమే తేడా ఉంటుందని తెలిపారు.మోటార్ సైకిల్ వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని, కారు నడిపేటప్పుడు సీటు బెల్టు ధరించాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతి సంవత్సరం భద్రత వారోత్సవాలు తో ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. వాహనదారులు ప్రజలలో మార్పు వచ్చినప్పుడు రోడ్డు ప్రమాదాలు తగ్గుతాయని తెలిపారు. రోజురోజుకు వాహనాల రద్దీ పెరుగుతుందని దాన్ని దృష్టిలో ఉంచుకొని సేఫ్టీ సెక్యూరిటీగా డ్రైవింగ్ చేయాలని సూచించారు. రాంగ్ రూట్లో ఎట్టి పరిస్థితిలో వాహనాలు నడపవద్దని తెలిపారు. నిర్లక్ష్యం తనము ఓవర్ స్పీడ్, అజాగ్రత్తగా, వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. పార్కింగ్ ప్రదేశాలలో వాహనాలు పార్కు చేసుకోవాలని రోడ్లకు అడ్డదిడ్డంగా వాహనాలు పార్కు చేయవద్దని తెలిపారు.జరిమానా పైసలు దేయడం మా అభిమతం కాదని, ప్రమాదాల నివారణ రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించని వారిపై జరిమానాలు విధించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి వాహనదారుడు రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. ట్రాఫిక్ నిబంధనలకు సంబంధించిన సిగ్నల్స్ నిబంధనలు ఎలా పాటించాలి అనే అంశంపై సిగ్నల్స్ చూపిస్తూ అవగాహన కల్పించారు.అంతేకాకుండా స్పీడ్ లేజర్ గన్ ఏ విధంగా పనిచేస్తుంది,డ్రంక్ అండ్ డ్రైవ్ మిషన్ ఏ విధంగా పనిచేస్తుందో ప్రాక్టికల్ గా చూపించారు. కార్యక్రమంలో కాలేజ్ ప్రిన్సిపల్ బ్రిజిత్, అధ్యాపకులు, విద్యార్థిని, విద్యార్థులు ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

## టీఆర్ఎస్‌కేవీ నుంచి సీఐటీయూలోకి



**నవతెలంగాణ-చిన్నకోడూరు:**

ప్రజా సమస్యలపై పోరాటాలు ఆకర్షితులై టీఆర్ఎస్‌కేవీ నుంచి సిఐటియూలో చేరుతున్నారని సిఐటియు అనుబంధ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రవీణ్, సీఐటీయూ జిల్లా కోశాధికారి జి.భాస్కర్ అన్నారు. సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన ఆశ వర్కర్స్ బీఆర్ఎస్‌కేవీ నుంచి సీఐటీయూలోకి చేరుతున్న సందర్భంగా వారికి కండువాకప్పి స్వాగతం పలికారు. అనంతరం భాస్కర్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా ఆశా వర్కర్లకు కనీస గుర్తింపు లేని సందర్భంలో అనేక హక్కుల పోరాడి సాధించిపెట్టిన ఏకైక సంఘం సిఐటియు మాత్రమే అని గుర్తు చేశారు. ఆశాలు సిఐటియు ఆధ్వర్యంలో చేసిన పోరాటాల ఫలితంగా ఆశ వర్కర్లకు పారితోషకాలు పెరిగాయని గుర్తు చేశారు. కానీ ఈరోజు ఫిక్స్ వేతనం అమలు చేయాలని చిన్నకోడూరు పరిధిలో టిబి పేషంట్ల(తెమడ) స్వాబ్0% డబ్బులు ఆశా వర్కర్లకు ఫిక్స్ చేసి వేతనం కట్టు చేయాలని కోరారు. ఫిక్స్ డు వేతనం అమలు చేయాలని, ఇతర సమస్యలను పరిష్కారం చేయాలని కోరుతూ ఆగస్టు 23 బుధవారం రోజున సిద్దిపేట కలెక్టరేట్ ముందు ఛలో ధర్నా నిర్వహిస్తున్నామని ఈ ధర్నాకు చిన్నకోడూరు మండల ఆశా వర్కర్లతో పాటు జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆశ వర్కర్లు పెద్ద సంఖ్యలో పాల్గొని కలెక్టరేట్ ముందు జరిగే ధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు తిరుపతిరెడ్డి, ఆశ వర్కర్లు వరలక్ష్మి, నీరజ, సుగుణ, పద్మ, విజయలక్ష్మి, వైదార్యం, భాగ్యలక్ష్మి, భార్గవి, శోభ, లలిత, శంకరవ్వ, సంతోషి, విజయ తదితరులు పాల్గొన్నారు.

## మధ్యంతర భృతిని ప్రకటించాలి



**నవతెలంగాణ-దుబ్బాక, దుబ్బాక రూరల్**

తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ దుబ్బాక మండల శాఖ ఆధ్వర్యంలో మంగళవారం దుబ్బాక మండల పరిధిలోని రాజక్కపేట, రామక్కపేట, చీకోడ్, గంభీర్పూర్, ఆకారం గ్రామాలతో పాటు మున్సిపాలిటీ పరిధిలోని దుబ్బాక, లచ్చపేట, చెల్లాపూర్ తదితర పాఠశాలలను సందర్శించారు. అనంతరం ఆయా పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను సేకరించారు. ఈ సందర్భంగా టీపీటీఎఫ్ రాష్ట్ర సీనియర్ నాయకులు జి.తిరుపతిరెడ్డి మీడియాతో మాట్లాడుతూ ఉన్నత పాఠశాలలో మాట్లాడారు. ప్రభుత్వం జూలై 1 2023 నుండి పీఆర్సీ కమిటీని నియమించి మధ్యంతర భృతిని వెంటనే ప్రకటించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయ ,పర్యవేక్షణ అధికారుల పోస్టుల ఖాళీలుగా ఉండటం మూలంగా విద్యాభివృద్ధి తీవ్రంగా నష్టపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ఆ ఖాళీలను భర్తీ చేయాలన్నారు. ఉపాధ్యాయుల బదిలీలు,ప్రమోషన్ల షెడ్యూల్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి ఉన్నత పాఠశాలకు తెలుగు, హిందీ, పీఈటీ పోస్టులు కూడా ప్రమోషన్ల ద్వారా మంజూరు చేయాలన్నారు. పదవీకట్ల పైనా ఎస్జీటీ పోస్టులను ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయ పోస్టులుగా అప్గ్రేడ్ చేస్తూ ప్రమోషన్లు కల్పించి, సిపిఎస్ ను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో స్వావెంజర్లను నియమించాలని భాగంగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను టీఆర్టీ ద్వారా భర్తీ చేసి విద్యారంగ అభివృద్ధికి కృషి చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఏ నరసింహారెడ్డి, కే వనిత రాష్ట్ర కౌన్సిలర్ జాకరి రాములు, జి విష్ణువర్ధన్ మండల శాఖ అధ్యక్షులు బి. మహేందర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి జి. రాజు మండల శాఖ నాయకులు జి నాగేశ్వరరావు, మల్లేశం, నాగేశ్వరరావు, శ్రీకాంత్, రమేష్, బాలయ్య బ్రహ్మరెడ్డి, ఉజ్వల పాల్గొన్నారు.

# రైతు రుణమాఫీ అంతా భూటకమే

- యువజన కాంగ్రెస్ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి సర్దార్ ఖాన్



**నవతెలంగాణ- గజ్వేల్**

2014 ఎన్నికల సమయంలో రైతు రుణమాఫీ చేస్తామని చెప్పి తొమ్మిదిన్నర సంవత్సరాల తర్వాత కేవలం 2018 సంవత్సరం మాత్రమే రుణమాఫీ అని చెప్పి రైతాంగాన్ని మోసం చేస్తున్నారని యువజన కాంగ్రెస్ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి సర్దార్ ఖాన్ మండిపడ్డారు. మంగళవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ లక్ష రూపాయల రుణమాఫీ కూడా అది వడ్డీ మాఫీ అయింది. ఈ ఎన్నికలలో తెలంగాణ రైతాంగం తమకు దూరం అవుతుందని గ్రహించి రైతు రుణమాఫీ పేరుతో రైతులను మోసం చేసే ప్రయత్నమని రైతాంగం గమనించిందన్నారు. రాబోయే ఎన్నికల తర్వాత తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం అధికారంలోకి రాబోతుందన్నారు. ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేయడమే కాకుండా, ఇందిరమ్మ భరోసా పథకం కింద 15 వేల పెట్టుబడి సహాయం అలాగే ఉపాధి హామీ పథకం సభ్యులు అలా భూమిలేని వారికి 12 వేల ఆర్థిక సహాయం రైతు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించడం మూతపడిన చెరుకు కర్మాగారాలను తెరిపించడం పసుపు బోర్డు ఏర్పాటు చేసి రైతు పసుపు రైతులను ఆదుకోవడమే కాకుండా మెరుగైన రైతు బీమా పథకం కింద ఎలాంటి నష్టం జరిగిన రైతులను ఆదుకునే విధంగా పథకం తేవడం జరుగుతుందన్నారు. ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేసి రైతు సమస్యలను తీర్చడంతోపాటు దళితులకు ఇచ్చిన భూములపై పూర్తి హక్కులు కల్పించి భూ హక్కులను కల్పించడం ధరణి రద్దు చేసి సరికొత్త రెవెన్యూ వ్యవస్థను తీసుకొని వచ్చి రైతు, భూ సమస్యలను లేకుండా చేయాలని రాహుల్ గాంధీ సమక్షంలో వరంగల్ రైతు డిక్లరేషన్ ప్రకటించడంతో తెలంగాణ రైతాంగం పూర్తిగా కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో స సిద్దిపేట జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ బాలరాజు పల్లి వెంకటయ్య కొండపల్లి బాబు మీర్జా జమీల్ బేగ్ అందీమోద్ బాలా గౌడ్ పోతరం మహేష్ రిజ్వాన్ తదితరులు పాల్గొన్నారు.

## మల్లన్నసాగర్‌ను సందర్శించిన మహారాష్ట్ర ప్రతినిధుల బృందం



**నవతెలంగాణ-తొగుట**

భారతదేశంలో ఇంత పెద్ద ప్రాజెక్టు ఏ రాష్ట్రంలో నిర్మించలేదని మహారాష్ట్ర ప్రతినిధుల బృందం అభిప్రాయం వ్యక్తం చేశారు. మంగళవారం మల్లన్న సాగర్ ప్రాజెక్టు పరిశీలించేందుకు మహారాష్ట్ర బృందం 100 మంది తో కలిసిన ప్రాజెక్టు పరిశీలించారు. ప్రాజెక్ట్ నిర్మాణం నీటి లభ్యత గురించి ప్రాజెక్టు ఇరిగేషన్ అధికారులు వారికి వివరించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన ఇరిగేషన్ ప్రాజెక్టుపై వారికి అవగాహన కల్పించారు. గోదావరి నది సముద్ర మట్టానికి 100 మీటర్ల ఎత్తులో నీటిని ఎత్తిపోసి కొండపోచమ్మ సాగరకు తరలిస్తున్నామన్నారు. ప్రాజెక్టు లిఫ్ట్ పథకాన్ని మహారాష్ట్ర బృందానికి వివరించారు. ఈ ప్రాజెక్టు ద్వారా రాష్ట్రంలో ఉన్న చెరువులు కుంటలు నింపి సాగుకు సాధ్యమవుతుందన్నారు. ప్రతి సంవత్సరం కాలంలో 240 టీఎంసీల నీటిని ఎత్తిపోసే విధంగా ఈ పథకం కన్నా రూపకల్పన చేశారని తెలిపారు. ప్రస్తుతం కాళేశ్వరం ప్రాజెక్టులో 147 టీఎంసీల నీటిని నిలువ చేయడానికి వీలుందన్నారు. వర్షాభావ పరిస్థితులను పై ఆధారపడకుండా రైతుల పంటల కు నీరు అందించే అవకాశం ఉందన్నారు.గోదావరి నది 100 మీటర్ల ఎత్తులో నీరు ప్రవహిస్తుందని 500 నుండి 600 మీటర్ల ఎత్తులో ఉన్న తెలంగాణ కు నీటిని సరఫరా చేయడం గొప్ప విషయం అన్నారు.618 మీటర్ల ఎత్తులో ఉన్న కొండ పోచమ్మ ప్రాజెక్టు నీటిని ఎత్తిపోస్తుందన్నారు. అనంతరం ప్రతినిధుల బృందం మాట్లాడుతూ భారతదేశంలో ఏ రాష్ట్రంలో ఇంత పెద్ద ప్రాజెక్టు నిర్మాణం చేయలేదని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇంత పెద్ద భారీ ప్రాజెక్టు నిర్మాణం చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం రైతులపై ఉన్న ప్రేమతో అంకితభావంతో కృషి చేసిందని అభినందించారు. కార్యక్రమంలో ప్రాజెక్టు ఏఈ వేణు, బసవ రాజు,ఈఈ సాయిబాబా, డిఈఈ శ్రీనివాసరావు, ఇతర ఇరిగేషన్ అధికారులు పాల్గొన్నారు.

# విద్యా సమస్యలు పరిష్కరించాలి



**నవతెలంగాణ-నంగునూరు**

రాష్ట్రంలో నెలకొన్న అనేక విద్యారంగ, ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలని టీపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎన్. కనకయ్య డిమాండ్ చేశారు. పదోన్నతులు, ప్రమోషన్లు లేక విద్యారంగం కుంటుపడుతుందన్నారు. రాష్ట్రంలో అనేక మండలాలు, జిల్లాలు ఇన్చార్జిలతో నడుస్తున్నాయన్నారు. పీఆర్సీ కమిటీ వేసి ఐఆర్ ప్రకటించాలని, డి ఏ లు ఇవ్వాలని, పండితుల సమస్యలు పరిష్కరించాలని, జీవో 317 బాధితుల సమస్యలు పరిష్కరించాలని, సీపీఎస్ ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఇంకా అనేక సమస్యలను సేకరిస్తూ నంగునూరు మండలంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. రాజగోపాల్ పేట, పాలమాకుల,ఖాదిఖరిద, అంక్షాపూర్, గట్లు మల్యాల,కొండం రాజు పల్లి పాఠశాలలు సందర్శించి సమస్యలను సేకరించారు. కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్ రాములు, జిల్లా ఉపాధ్యక్షులు సత్యనారాయణ, నంగునూరు మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు హరికృష్ణ, నరేష్,జిల్లా నాయకులు రవి, లక్ష్మీ నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలే హరీశ్‌రావును బంపర్ మెజార్టీతో గెలిపిస్తారు

- సుడా చైర్మన్ మారెడ్డి రవీందర్ రెడ్డి



**నవతెలంగాణ-సిద్దిపేట**

హరీశ్‌రావు ఎన్నికల సమయంలో మాత్రమే ప్రజలకు కనబడే నాయకుడు కాదని, అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడని, ఎన్నికల ప్రచారంలో కూడా నియోజకవర్గంలో హరీశ్‌రావు తిరగాల్సిన అవసరం లేదని, నాయకులు, కార్యకర్తలు, ప్రజలే ఆయనను బంపర్ మెజార్టీతో గెలిపిస్తారని సుడా చైర్మన్ మారెడ్డి రవీందర్ రెడ్డి అన్నారు. హరీశ్‌రావు పై మైనంపల్లి హనుమంతరావు చేసిన అనుచిత ఆరోపణలను ఖండిస్తూ సిద్దిపేటలో బీఆర్ఎస్ నాయకులు మైనంపల్లి శవయాత్ర నిర్వహించారు. మరోసారి సిద్దిపేట నుంచి హరీశ్‌రావు పోటీ చేస్తున్నందుకు సంతోషంగా స్వీట్లు పంచుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో ప్రాణాలకు తెగించి పోరాడి, తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలకపాత్ర పోషించిన వ్యక్తి హరీశ్ రావు అని గుర్తు చేశారు. సిద్దిపేట ప్రజలందరూ ఎంతగానో అభిమానించే వ్యక్తిపై అవాకులు చవాకులు పేలితే సహించేది లేదన్నారు. ఇప్పటికైనా తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని మంత్రి హరీష్ రావుకు, సిద్దిపేట ప్రజలకు క్షమాపణ చెప్పాలని, లేనిపక్షంలో మైనంపల్లి హనుమంతరావు తగిన మూల్యం చెల్లించుకుంటారని హెచ్చరించారు. రాబోయే ఎన్నికలలో సిద్దిపేట అభ్యర్థిగా హరీష్ రావును ఏడవసారి ప్రకటించినందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రూరల్ జెడ్పీటీసీ శ్రీహరి గౌడ్, నాయకులు రహీముద్దీన్, పల్లె నరేష్ గౌడ్, దశరథం, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ భృతి వెంటనే చెల్లించాలి



**నవతెలంగాణ-చేర్యాల**

నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి వెంటనే చెల్లించాలని బీజేపీ జనగామ జిల్లా అధ్యక్షులు ఆరుట్ల దశమంత రెడ్డి బీజేవైఎం సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు బొంగోని సురేష్ గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి వెంటనే చెల్లించాలని కోరుతూ బీజేవైఎం జిల్లా అధ్యక్షులు బొంగోని సురేష్ గౌడ్ ఆధ్వర్యంలో మంగళవారం చేర్యాల మండల కేంద్రంలోని గాంధీ సెంటర్ జాతీయ రహదారిపై బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా దశమంత రెడ్డి, సురేష్ గౌడ్ మాట్లాడుతూ మన నీళ్లు, నిధులు, నియామకాల నినాదంతో ఎందరో నిరుద్యోగులు ప్రాణ త్యాగాలతో సాధించుకున్న తెలంగాణలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగులను పూర్తిగా విస్మరించిందన్నారు. రెండుసార్లు ఎన్నికల హామీలలో భాగంగా సీఎం కేసీఆర్ మోసపూరిత హామీలతో ఓట్లు దండుకొని ఈరోజు ప్రజలు, నిరుద్యోగులు, రైతులను నిలువు దోపిడీ చేస్తున్నారని విమర్శించారు. నిరుద్యోగులందరికి 3016 రూపాయల నిరుద్యోగ భృతి ఇస్తానని ఇప్పటివరకు రాష్ట్రంలో ఏ ఒక్క నిరుద్యోగికి నిరుద్యోగ భృతి ఇచ్చిన దాఖలాలు లేవన్నారు. ఇప్పటివరకు ప్రభుత్వ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రతి ఒక్క నిరుద్యోగి కి 1,68,869 రూపాయలు బాకీ ఉందని తెలిపారు. రాష్ట్రంలో ఉన్న ఖాళీలను నిరుపేదలకు, నిరుద్యోగులకు ప్రభుత్వ పాలను అందించాలని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కో కన్వీనర్ దండ్యాల లక్ష్మారెడ్డి, బీజేవైఎం రాష్ట్ర నాయకులు అంకుగారి శ్రీధర్ రెడ్డి, సిద్దిపేట జిల్లా అధికార ప్రతినిధి నర్ర మహేందర్ రెడ్డి, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శులు కొంపెల్లి పవన్,బీజేవైఎం సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి కర్ణకంటి నరేష్,బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు కొంతం నరేష్ గౌడ్,బీజేవైఎం జిల్లా కార్యదర్శి తుమ్మ కృష్ణ, అధికార ప్రతినిధి పెర్మాళ్ల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా ఆలయాలు కూల్చితే ఊరుకునేది లేదు

- బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో నిరసన



**నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్**

సిద్దిపేట అర్బన్ మండలం మిట్టపల్లి మెరుపు గుట్టపై గల పురాతన లక్ష్మీనరసింహ దేవాలయాన్ని మట్టి తవ్వకం పేరుతో కూల్చివేయడాన్ని వ్యతిరేకిస్తున్నామని బజరంగ్‌దళ్ మెదక్ విభాగ్ సహ కార్యదర్శి గ్యారెపి రాజారాం అన్నారు. మంగళవారం మిట్టపల్లి మెరుపు పరిషత్, బజరంగ్ దళ్ కార్యకర్తలతో కలిసి మెరుపు గుట్టను సందర్శించి ఆయన మాట్లాడారు. దాదాపు 15 ఎకరాల గుట్టను అక్రమ మైనింగ్ తవ్వకాలు జరుపుతున్నారన్నారు. అలాగే అక్కడ వందల సంవత్సరాల నుంచి వెలిసిన లక్ష్మీ నరసింహ స్వామి ఆలయాన్ని కూల్చివేశారని మట్టి తవ్వకాల పేరుతో దేవాలయాలను కూల్చివేస్తే ఊరుకునేది లేదని అన్నారు. ఆలయానికి సంబంధించిన స్తంభాలు భూములో పాతేశారని ఈ అక్రమ దారులను ప్రభుత్వం స్పందించి కఠిన చర్యలు తీసుకొని అక్కడ ఉన్నటువంటి లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయాన్ని పునర్నిర్మాణం చేపట్టాలని అన్నారు. అక్కడ ఉన్నటువంటి గుట్ట స్థలాన్ని స్వాధీనం చేసుకోవాలని విశ్వహిందూ పరిషత్ బజరంగ్‌దళ్ డిమాండ్ చేస్తుందన్నారు. ఆలయ నిర్మాణం చేపట్టకపోతే పెద్ద ఎత్తున ధర్నాలు చేపడతామని హెచ్చరించారు. జిల్లా కార్యదర్శి నరేష్, శ్రీనివాస్, ధర్మ ప్రసాద్, సత్యం,మరియు మిట్టపల్లి గ్రామస్తులు పాల్గొన్నారు.



## మృత్యువాత పడిన జెర్సీ పాడిగేదె.. రైతుకు ఇన్సూరెన్స్ కంపెనీ న్యాయం చేయాలి

**నవతెలంగాణ-గుమ్మడిదల**

లక్ష రూపాయలు వెచ్చించి కొనుగోలు చేసిన జెర్సీ పాడిగేదె పాము కాటుతో మృత్యువాత పడిందని.. బాధిత రైతు కుటుంబానికి ఇన్సూరెన్స్ కంపెనీ వాళ్ళ న్యాయం చేయాలని రైతు సంఘాల రాష్ట్ర నాయకులు మద్దల బాల్‌రెడ్డి డిమాండ్ చేశారు. ముందుగా గుమ్మడిదల గ్రామానికి చెందిన బాధిత రైతు రాయి మేఘమాల పెంటారెడ్డి మాట్లాడుతూ.. డ్వాక్రా గ్రూపు నుంచి జెర్సీ పాడి గేదెల పెంపకం కోసం లక్ష రూపాయలు వెచ్చించి జెర్సీ పాడి గేదెను కొనుగోలు చేశానన్నారు. రూ.10వేలతో అప్పటికప్పుడే ఇన్సూరెన్స్ కూడా చేయించగా.. ఇన్సూరెన్స్ ట్యాగ్ నెంబర్ యుఎల్ఎస్-ఎస్‌హెచ్-19-09023 నెంబర్‌ను కేటాయించారన్నారు. అయితే ఓ రోజు మేతకు వెళ్లిన గేదె పాముకాటుకు గురై మృత్యువాత పడింద న్నారు. పోస్టుమార్టం అనంతరం పశు వైద్యాధికారి కూడా పాముకాటుతో మృత్యువాత పడినట్టు రిపోర్టు కూడా ఇచ్చారన్నారు. ఇన్సూరెన్స్ అధికారులు సుమారు గత 9 నెలల పాటు ఇన్సూరెన్స్ డబ్బులంటూ రైతునుంచి రూ.30 వేలు తీసుకుని.. పూర్తిగా ఇన్సూరెన్స్ ఇస్తామని ఏడాది నుంచి దాటవేస్తూ వస్తున్నారని వాపోయాడు. ఈ సందర్భంగా బాల్‌రెడ్డి సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడగా.. పశువు మృత్యు వాత పడినప్పుడు తమకు సమాచారం ఇవ్వలేదని.. ఇన్సూరెన్స్ ట్యాగ్ నెంబర్ కనబడడం లేదంటూ పొంతనలేని సమాధానం చెబుతు న్నారన్నారు. ఇది సరికాదని.. వెంటనే బాధిత కుటుంబానికి ఇన్సూరెన్స్ అధికారులు తగు న్యాయం చేయాలన్నారు.

డ్వాక్రా శ్రీనిధి అధికారి రేష్మ వివరణ కోరగా.. మృతి చెందిన పశువు మొబైల్ ఫోన్‌తో ఫొటోస్ తీయడం వల్ల క్లియర్ గా అగుపడడం లేదని. ఇన్సూరెన్స్ ట్యాగ్ నెంబరు కనబడడం లేదంటూ ఇన్సూరెన్స్ అధికారులు రిజెక్ట్ చేశారన్నారు. అనంతరం సంబంధిత పశువు ఫోటోను మరొక్కసారి శ్రీనిధి జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి సంబంధిత ఇన్సూరెన్స్ అధికారులతో మాట్లాడి ఇన్సూరెన్స్ వచ్చేలా చర్యలు చేపడతామన్నారు.



## ఎస్సై శ్రీకాంత్‌ను సన్మానించిన బీజేపీ మహిళా మోర్చ అసెంబ్లీ కన్వీనర్

**నవతెలంగాణ-జహీరాబాద్**

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జహీరాబాద్ ఎస్ఐ శ్రీకాంత్‌కు ఉత్తమ ఎస్సై అవార్డు వచ్చిన విషయం విధితమే. కాగా ఎస్సై శ్రీకాంత్‌ను బీజేపీ మహిళా మోర్చా అసెంబ్లీ కన్వీనర్ జ్యోతి పడాల్ శాలువా, పూలమాలలతో మంగళవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జ్యోతి పడాల్ మాట్లాడుతూ.. శాంతి భద్రతల విషయంలో వారు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. ఇంకా మహిళల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరగా.. మహిళలకు సంబంధించి ఎలాంటి సమస్యనైనా తన దృష్టికి తీసుకువస్తే వెంటనే స్పందించి.. మహిళలకు అండగా నిలబడతామని ఎస్సై హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మహిళా మోర్చా నాయ కురాలు అంజమ్మ, స్వప్న పాటిల్, జగదీష్, రాములు తదితరులు పాల్గొన్నారు.



## రామచంద్రాపురం తహసీల్దార్‌గా సంగ్రామ్ రెడ్డి

**నవతెలంగాణ-రామచంద్రాపురం**

రామచంద్రాపురం నూతన తహసీల్దార్‌గా సంగ్రామ్‌రెడ్డి మంగళవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. ఇటీవల ఎన్నికల నేపథ్యంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా తహసీల్దారుల బదిలీ జరిగింది. అందులో భాగంగా రంగారెడ్డి జిల్లాలో పనిచేసిన సంగ్రామ్‌రెడ్డి రామచంద్రాపురం తహసీల్దారుగా బాధ్యతలు స్వీకరించారు. నూతన తహసీల్దార్‌కు ఉప తహసీల్దార్ విశ్వేశ్వర్, సీనియర్ అసిస్టెంట్ రఘునాథ్ రెడ్డి, ఆర్ఐ శ్రీకాంత్, సిబ్బంది ఘన స్వాగతం పలికారు. రామచంద్రాపురంలో ప్రభుత్వ పథకాలు ఏ విధంగా జరుగుతున్నాయో సిబ్బందిని నూతన తహసీల్దార్ అడిగి తెలుసుకున్నారు.

# కుటుంబ పాలనా విధానాన్ని బద్దలు కొట్టాలి

- బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

**నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్**

నారాయణఖేడ్‌లో గత 70 ఏండ్ల నుంచి మూడు కుటుంబాల పాలనే సాగుతున్నదని.. ఈ విధానాన్ని వచ్చే ఎన్నికల్లో బద్దలు కొట్టాలని బీఎస్పీ తెలంగాణ అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. నారాయణఖేడ్‌లో మంగళవారం నిర్వహించిన బహుజన శక్తి ప్రదర్శన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వం దళితులకు మూడెకరాల భూమి ఇస్తా అని చెప్పి.. పైగా 30 వేల ఎకరాల అసైన్మెంట్ భూములను కబ్జా చేసిందన్నారు. సీఎం కేసీఆర్ సోమవారం ప్రకటించిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థుల లిస్ట్‌లో.. ఒక్కశాతం ఉన్న ఓసీ సామాజిక వర్గానికి 58 సీట్లు.. 99 శాతం ఉన్న సామాజిక వర్గానికి 23 శాతం సీట్లు మాత్రమే ఇచ్చారన్నారు. కానీ బీఎస్పీ మాత్రం బీసీలకు 70 సీట్లు కేటాయిస్తుందన్నారు. సామాజిక వర్గాల వారు ప్రశ్నిస్తే పోలీసులతో కొట్టిస్తున్నారని.. అదే పాలకవర్గాలు తప్పు చేస్తే మాత్రం వాళ్లకు ఏ చట్టాలు వర్తించడం లేదని ఆరోపించారు. నిరుద్యోగం పెరిగిపోతున్నదని.. బహుజన రాజ్యంలో అందరికీ ఉద్యోగాలు ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఈశ్వర్, నటరాజన్, పండరి, జనార్ధన్, భీమన్న తదితరులు పాల్గొన్నారు.




# ముదిరాజ్‌లపై చిన్నచూపా?



**నవతెలంగాణ-పటాన్‌చెరు**

తెలంగాణ రాష్ట్రంలో 60 లక్షలకు పైగా ఉన్న ముదిరాజులపై ప్రభుత్వానికి చిన్న చూపు ఎందుకు అని ముదిరాజుల సంఘం జిల్లా అధ్యక్షుడు టప్ప కుమార్ ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. పటాన్‌చెరు పట్టణంలోని ముదిరాజ్ భవన్‌లో ముదిరాజ్, ఎన్ఎంఆర్ సభ్యులతో కలిసి వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించిన అసెంబ్లీ అభ్యర్థుల లిస్టులో ముదిరాజులకు స్థానం కల్పించకపోవడం బాధాకరమన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 60 లక్షలకు పైగా ముదిరాజులు ఉన్నారని, మా అందరికీ న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. పటాన్‌చెరు నియోజకవర్గంలో 70 వేలకు పైచిలుకు ఓటర్లు ముదిరాజులు ఉన్నారని గుర్తు చేశారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రులు కేటీఆర్, హరీష్ రావులు మరోసారి ఆలోచించి ముదిరాజులకు అసెంబ్లీ అభ్యర్థిత్వాన్ని ఖరారు చేయాలని కోరారు. అదేవిధంగా పటాన్ చెరు నియో కవర్గానికి చెందిన బీఆర్ఎస్ నేత నీలం మధు ముదిరాజ్‌కు అధిష్టానం న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు జె.ఎట్టయ్య ముదిరాజ్, దేవరాజ్ ముదిరాజ్, మహేష్ ముదిరాజ్, శ్రీను ముదిరాజ్, నాగరాజ్ ముదిరాజ్, సాయిరాజ్ ముదిరాజ్, శ్రీను ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమకారులను అణగదొక్కుతున్న అదినాయకత్వం

**నవతెలంగాణ-జహీరాబాద్**

ఉద్యమ సమయంలో బీఆర్ఎస్ అధిష్టానానికి అడు గులో అగుడేసి.. ఉద్యమాన్ని ఉవ్వెత్తున లేపిన ఉద్యమకారులను రాష్ట్ర అవతరణ అనంతరం అదినాయకత్వం పూర్తిగా అణగదొక్కుతున్నదని బీసీ విభాగం మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాములు నేత ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక ఆర్అండ్‌బి అతిథి గృహంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో




ఆయన మాట్లా డుతూ.. ఎన్నో త్యాగాలు చేసి.. ఎలాంటి పదవులు లేకున్నా గత కొన్నేండ్లుగా బీఆర్ఎస్‌లో చాలామంది కొన సాగుతున్నారన్నారు. అలాంటి తమను కూడా గౌరవించి ఆదరించాల్సిన బాధ్యత పార్టీ అది నాయకత్వం పైన ఉన్నదన్నారు. తమ సీనియార్టీని గుర్తించి రాబోయే రోజుల్లో శాసనమ ండలి సభ్యులుగా, రాజ్యసభ సభ్యులుగా, పార్టీ పదవులు, నామినేటెడ్ పదవులను మొదటినుండి ఉద్యమిస్తున్న ఉద్యమకారులకిచ్చి గౌరవించాలన్నారు.

# కుష్టు వ్యాధి నిర్మూలనకు ఇంటింటి ప్రచారం

**నవతెలంగాణ-నార్సింగి**

ప్రభుత్వ లెప్రసి క్లినిక్ మరియు రాష్ట్ర ఎల్సిడిసి మానిటర్ డాక్టర్ సుధ మంగళవారం నార్సింగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా మండల ఆరోగ్య అధికారి డాక్టర్ వై.రవికుమార్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బందితో కలిసి ఇంటింటా కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్ర మాన్ని చేపట్టారు. అనంతరం డాక్టర్ సుధ మాట్లాడుతూ.. స్పర్శ లేని మచ్చలు ఉన్న వారికి వైద్యా ధికారి పరీక్షించి వైద్యం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కుష్టు నివారణ అధికారి శంకర్ రాథోడ్, పీఎంఎ లక్ష్మణ్, డీపీఎంఓ అర్జున్, సాయి కిరణ్, ఎంఎల్‌హెచ్‌పి శ్రీనివాస్, హెచ్ఈఓ హెచ్‌ఏ కృష్ణా గౌడ్, ఆశా కార్యకర్త లావణ్య పాల్గొన్నారు.



# కుంటలో స్నానానికెళ్లి.. నీట మునిగి యువకుడు మృతి

**నవతెలంగాణ-తొగుట**

కుంటలో స్నానానికి వెళ్లిన ఓ యువకుడు ప్రమాద వశాత్తు నీటిలో మునిగి మృతి చెందిన ఘటన మండల కేంద్రమైన తొగుటలో మంగళవారం జరిగింది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన దాకని స్వామి (27) కూలి పని చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు. అయితే మంగళవారం సాయంత్రం 6 గంటల కు పోతిరెడ్డికుంటలో స్నానికి వెళ్లిన



అతడు.. ప్రమాదవ శాత్తు నీటిలో మునిగి మృతి చెందాడు. స్థానికులు గమనించి పోలీసులకు సమా చారం అందించారు. మృతదేహాన్ని యటకు తీసి పంచ నామా చేసి పోస్టుమార్టం నిమిత్తం సిద్దిపేట ఆసుపత్రికి తరలించారు. మృతునికి తల్లిదండ్రులు, తమ్ముడు వున్నాడు.



## ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపిన మండల నాయకులు

**నవతెలంగాణ-న్యాల్‌కల్**

సీఎం కేసీఆర్ సోమవారం ప్రకటించిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థుల లిస్ట్‌లో జహీరాబాద్ సిట్టింగ్ ఎమ్మెల్యే మాణిక్‌రావుకు మరో మారు అవకాశం కల్పించడం పట్ల మండల నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రవీందర్ ఆధ్వర్యంలో మండలంలోని బీఆర్ఎస్ నాయకులు, సర్పంచులు జహీరాబాద్‌లోని క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యేను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. బొకేలు ఇచ్చి.. శాలువాతో సన్మానించి సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు హద్నూర్ ప్రవీణ్, రవికు మార్, మల్లి మారుతి యాదవ్, షబ్బీర్ ఖాన్, మహిపాల్, షకీల్, రాజు పటేల్, తదితరులు ఉన్నారు.

## గురుకులంలో 27వరకు ఇంటర్ ప్రవేశాలు

**నవతెలంగాణ-జిన్నారం**

మండల కేంద్రమైన జిన్నారంలో గల గిరిజన గురుకుల బాలుర జూనియర్ కళాశాలలో ఇంటర్ ప్రవేశాలు జరుగుతున్నట్టు ప్రిన్సిపల్ మధుసూదన్ రెడ్డి తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు ఈనెల 27 వరకు దరఖాస్తులు అందజేయాలన్నారు. ఎంపీసీ బైపీసీ గ్రూపులలో ప్రవేశాలకు అవకాశం ఉందన్నారు. ప్రవేశాలు ఇంటర్మీడియట్ బోర్డ్ ఆదేశాలకు అనుగుణంగా కొనసాగుతాయన్నారు. విద్యార్థులు ఒరిజినల్ సర్టిఫికెట్స్‌తో సంప్రదించాలని సూచించారు.



## జీఎంఆర్ యువసేన ఉచిత డ్రైవింగ్ లైసెన్సులు

**నవతెలంగాణ-జిన్నారం**

మండలంలోని నల్తూరు గ్రామానికి చెందిన 41 మంది యువకులకు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్రనేత గూడెం మధుసూదన్‌రెడ్డిల సహకారంతో జీఎంఆర్ యువసేన బృందం ఉచిత లైసెన్సుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారికి బీఆర్ఎస్ బీఆర్ఎస్ సోషల్ మీడియా మండలాధ్యక్షులు నాయికోటి భీమావు బృందం, నల్తూరు యువకులు ఎమ్మెల్యే జీఎంఆర్, మధుసూదన్ రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**నవతెలంగాణ-నిజాంపేట**

యూరియా బస్తాల కోసం ఇంటినుంచి బయటికి వెళ్లిన ఓ వ్యక్తి రోడ్డు ప్రమా దంలో మృతి చెందాడు. ఈ ఘటన నిజాంపేట మండల కేంద్రంలో మంగళవారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నస్కల్ గ్రామానికి చెందిన గుమ్ముల రాజు (35) తన వ్యవసాయ పొలానికి యూరియా సంచులు తీసుకుని వస్తానని ఇంట్లో చెప్పి.. టీవీఎస్ ఎక్సల్‌పై నిజాంపేట నుంచి భూంపల్లికి వెళుతున్నాడు. ఈ క్రమంలో శ్రీ రామ లింగేశ్వర పౌల్ట్రీ ఫామ్ దగ్గర మహీంద్రా సుక్రో మినీ ట్రక్కును ఢీకొని.. అక్కడికక్కడే మృతి చెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రామాయంపేట ప్రభుత్వాస్పత్రికి తరలించారు. మృతుని భార్య రేవతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఏఎస్ఐ జయపాల్ రెడ్డి తెలిపారు.

## అభివృద్ధి కోసం బీఆర్ఎస్‌లో చేరాలి



నవ తెలంగాణ-టేక్మాల్

అభివృద్ధి కోసం బీఆర్ఎస్‌లో చేరాల్సిన అవసరం ఎంతైనా ఉందని అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ అన్నారు. మంగళవారం టేక్మాల్ మండల పరిధిలోని కోరంపల్లి గ్రామం చెందిన పలువురు కాంగ్రెస్ బీజేపీ నుంచి బీఆర్ఎస్‌లో చేరిన వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కళ్యాణ లక్ష్మి , రుణమాఫీ, రైతు బీమా, రైతు బంధు, మహిళల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతున్నారని వాటిని చూసే ఆకర్షితులమై పార్టీలో చేరుతున్నామన్నారు.

## తహసీల్దార్‌ను సన్మానించిన మైనారిటీ నాయకులు



నవతెలంగాణ-నార్సింగి

నార్సింగి మండల తహశీల్దార్‌గా ఇటీవల పదవీ భాధ్యత చేపట్టిన తహసీల్దార్ షేక్ కరీంను నార్సింగి మండల బీఅర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఎండి అబ్దుల్ ఖాదర్ ఆధ్వర్యంలో మండల మైనారిటీ నాయకులు కలిసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడితో పాటు ఏఎంసి మాజీ డైరెక్టర్ ఎండీ రబ్బానీ, వార్డు సభ్యులు ఎండీ ఫరీద్, ఎండీ జమీర్, ఎస్.ఎం.సి చైర్మన్ ఎండీ బాఖర్, మైనారిటీ నాయకులు లాయఖ్ పాషా, యూసుఫ్, గౌస్, సాదఖ్, ముజీబ్‌లు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన సీనియర్ జర్నలిస్టు రాజగోపాల్



నవ తెలంగాణ-మిరు దొడ్డి

ఇటీవల ఆత్మహత్య చేసుకుని మరణించిన మిరుదొడ్డి వాటర్ మెన్ గొట్టం కోటేశ్వర్ కుటుంబాన్ని మంగళవారం పులిమామిడి మాజీ సర్పంచ్, సీనియర్ జర్నలిస్టు రాజగోపాల్ పరామర్శించి ఓదార్చారు. కుటుంబానికి 50 కిలోల బియ్యాన్ని అందించారు . గొట్టం కోటేశ్వర్ మరణం బాధాకరమన్నారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటానన్నారు. కోటేశ్వర్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. ఆయన వెంట సీనియర్ నాయకులు కానుగంటి శ్రీనివాస్, చంద్రకాంత్, కుటుంబ సభ్యులు గొట్టరవి తదితరులు ఉన్నారు

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



నవతెలంగాణ-మద్దూరు

మండలంలోని నర్సా యపల్లి గ్రామానికి చెందిన ముస్త్యాల ఆనందం అనే వ్యక్తిగత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందాడు. మృతుని కుటుంబానికి ఎంపీపీ బద్దిపడగ కృష్ణారెడ్డి రూ.20 వేలు పంపించడంతో సర్పంచ్ బద్ధిపడగ లలిత-కృష్ణారెడ్డి మృతుని కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో చేర్యాల మార్కెట్ కమిటీ డైరెక్టర్ శనిగరం సత్యనారాయణ, బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు తౌటి యాదగిరి, వార్డు సభ్యులు శ్రీనివాస్ఎ ఏలీషా, భాస్కర్, రేషన్ డీలర్ బాదల్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్ధిక సాయం



నవతెలంగాణ-చేర్యాల

చేర్యాల పట్టణం పెద్ద మ్మ గడ్డకు చెందిన పల్లపు వెంకటమ్మ గత మూడు రోజుల క్రితం అనారోగ్యం తో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మున్సిపల్ వైస్ చైర్మన్ నిమ్మ రాజీవ్ రెడ్డి, కొమురవెల్లి దేవస్థాన కమిటీ డైరెక్టర్ పచ్చిమడ్ల సిద్ధిరాములు గౌడ్ మంగళవారం మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం నిమ్మ రాజీవ్ రెడ్డి రూ.5 వేలు, పచ్చిమడ్ల సిద్ధిరాములు గౌడ్ 25 కిలోల బియ్యాన్ని మృతురాలి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో శివరాత్రి మల్లయ్య, బోదాసు భాస్కర్, పల్లపు కనకరాజు, ఆలకుంట యాదగిరి, బోదాసు శివయ్య బోదాసు రాజు పాల్గొన్నారు.

# విప్లవోద్యమ నాయకుడు రఫీ కన్నుమూత



నవ తెలంగాణ - దౌల్తాబాద్

మెతుకు సీమ జిల్లాలో 80-90వ దశకం రెండు విప్లవ స్రవంతులు ఉద్యమం సమాంతర ప్రభుత్వాలను నడుపుతున్న కాలం. ఆకాలంలో అనేక పల్లెలు ఉద్యమ బాట పట్టాయి. ఆ కోవలోనే ఒక పల్లె దాని పేరే గుంటూరు గుడిసెలు. ఇప్పుడు ఇది అహ్మద్‌నగర్‌గా పిలుస్తున్నారు. ఈపల్లె నుండి అనేక మంది ప్రజా ఉద్యమంలో ప్రత్యక్షంగా పాల్గొన్నవారు ఉన్నారు. మెతుకు సీమ జిల్లాలో జనశక్తి రాజకీయాలు ప్రభావం అనేక పల్లెల్లో ఉన్నది. నాటి ఉద్యమ నాయకులు అమర్, సుభాష్‌ల నాయకత్వంలో ఎందరో కార్యకర్తలు, నాయకులుగా మెతుకు సీమ అందించింది. ఆ తరుణంలోనే ఉద్భవించిన వారిలో రఫీ ఒక్కరు. రఫీ ప్రత్యామ్నాయ రాజకీయాల్లోకి 80 దశకం చివరి నుంచి వచ్చారు. ప్రజా ఉద్యమాలు ఏ స్థాయిలో కొనసాగుతున్నాయో అదే స్థాయిలో రాజ్యం నిర్బంధం, ఎన్కౌంటర్ల కాలం కూడా కొనసాగుతున్న వైనంలో కూడా రాజకీయాలను వదిలి పోలేదు. రాజ్యపు హింసలో కూడా రఫీ కొన్ని సార్లు అరెస్టు, కేసుల పాలు కావడం జరిగింది. అయిన ధైర్యం కొల్పోకా రాజకీయాల్లో కొనసాగారు. ఎత్తుగడల రీత్యా పార్టీ నాడు ఎన్నికల్లో పాల్గొంటే నాటి ఎన్నికల ప్రచారంలో కూడా పాల్గొన్నారు. 2002 గుజరాత్ రాష్ట్రంలోని గోద్రా అల్లర్లకు వ్యతిరేకంగా కరీంనగర్‌లో పెద్ద సభ పెడితే ఆ సభకు క్యాంపెయినర్‌గా వెళ్లి అక్కడ జిల్లాలో పని చేశారు. తాను ఉన్న ఊరు అహ్మద్‌నగర్‌లో బీడీ కార్మికుల సమస్యలపై బీడీ సంఘంతో కదం తొక్కారు. రఫీ జిల్లాలో జరుగుతున్న అనేక ఉద్యమాల్లో పాల్గొన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం అనేక ప్రజా సంఘాల భాగస్వామ్యంతో ఏర్పడిన తెలంగాణ యునైటెడ్ ఫ్రంట్ వేదికలో మెదక్ జిల్లా కమిటీ ఉపాధ్యక్షుడిగా కొనసాగారు. ప్రత్యామ్నాయ రాజకీయాల్లో భాగం అవుతున్న వాళ్ల మీద రాజ్యం కుట్ర కేసులు పెడితే వారిని విడుదల కోసం కృషి చేశారు. వారికి బాసటగా నిల్చారు. 2019లో కామ్రేడ్స్ ల మీద కుట్ర కేసులు బానాయించినప్పుడు బాధపడి ఆరోగ్యం అప్పటికే క్షీణించడంతో ఎటు కదలలేని రఫీ తనలో తానే బాధపడ్డారు. ప్రత్యామ్నాయ రాజకీయాల కార్యకర్తలను జైలు నుంచి విడుదల కోసం ష్యూరిటీగా నిల్చారు. ఏనాడూ బూర్జువా రాజకీయల వైపు తొంగిచూడలేదు. బూర్జువా రాజకీయ పార్టీలు వాళ్లు రఫీ గడప తొక్కినా అతను ఆ దిశగా నడవలేదు. అంత కమీట్మెంట్‌గా ప్రత్యామ్నాయ రాజకీయాలకు బందీగానే చివరి శ్వాస వరకు నడిచారు. వంగల సంతోష్-ప్రజా సంఘాల ఉమ్మడి వేదిక రాష్ట్ర కన్వీనర్వి, విష్ణు పీడీఎస్యూ (విజృంభణ), ఆర్.శ్రీనివాస్ రెడ్డి-రైతు కూలీ పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు, మల్లేశం - రైతు కూలీ పోరాట సమితి జిల్లా నాయకులు తదితరులు రఫీ అంత్యక్రియల్లో పాల్గొని నివాళులర్పించారు.

# పోడుభూముల పట్టాలు అందించాలి



ఎమ్మెల్యే రఘునందన్ రావు

నవ తెలంగాణ -దౌల్తాబాద్

పోడు భూముల పట్టాలను లబ్దిదారులకు అందజేయాలని దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు అన్నారు. దౌల్తాబాద్ మండల పరిధిలోని లింగాయపల్లి తండాలో నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో జాతీయ ఉపాధి హామీ నిధులు రూ.11 లక్షలతో అసంపూర్తిగా ఉన్న భవనాన్ని ఎమ్మెల్యే రఘునందన్ రావు సిడిపి నిధులు నుండి 10 లక్షలు కేటాయించి భవనాన్ని పూర్తి చేయించారు. పోడు భూముల గురించి కలెక్టర్‌తో మాట్లాడి పట్టాలు తొందర్లో అందేలా చూస్తానని తెలిపారు. మండల పరిధిలోని ఇందుప్రియాల్ గ్రామంలో ఇటీవల దొడ్డి యాదగిరి అనారోగ్యంతో బాధపడుతూ గత నాలుగు రోజుల క్రితం మరణించారని, అతని ముగ్గురు ఆడపిల్లలు అనాథలుగా మిగిలిపోవడం బాధాకరమన్నారు. ఆ పిల్లలకు ఎల్లవేళలా ఆదుకుంటానని హామీ ఇచ్చారు. ఆ పిల్లలకు ఆర్థిక సహాయం అందజేశారు. జర్నలిస్టు గొల్లపల్లి నగేశ్ తండ్రి మరణించిన విషయం తెలుసుకొని గాజులపల్లి గ్రామంలో నగేశ్‌ను పరామర్శించారు. కార్యక్రమంలో లింగాయపల్లి తాండ గ్రామ సర్పంచ్ బానోతు దేవి యాదగిరి, మండల పార్టీ అధ్యక్షులు కిషన్, మండల పార్టీ ఉప అధ్యక్షులు గద్దమీది స్వామి,స్థానిక ఎంపీటీసీ లక్ష్మీనరసమ్మ, నాయకులు భూపాల్‌రెడ్డి రామస్వామిగౌడ్, ప్రసాదరావు, సత్యనారాయణ గౌడ్, శ్రీనివాస్, కన్నారెడ్డి, రాజిరెడ్డి, భాను, అమరేందర్ రెడ్డి, అనీల్ రెడ్డి పాల్గొన్నారు.

## బీజేపీ జెండా ఎగరడం ఖాయం

ఉత్తరప్రదేశ్ లక్నో నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ రాజేశ్వరి సింగ్



నవతెలంగాణ వెల్దుర్తి

తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ జెండా ఎగరవేయడం ఖాయమని ఉత్తరప్రదేశ్ లక్నో నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ రాజేశ్వరి సింగ్ అన్నారు. మంగళవారం మండలంలోని బస్వాపూర్ పంచాయతీ పరిధిలో మల్లన్న గుట్ట దేవాలయ ప్రాంగణంలో బీజేపీ కార్యవర్గ సమావేశాన్ని ఎమ్మెల్యే ప్రభాస్ యోజనలో భాగంగా నిర్వహించుకున్నట్లు నర్సాపూర్ అసెంబ్లీ బీజేపీ కన్వీనర్ వాళ్దాం మల్లేష్ గౌడ్ తెలిపారు. అంతకు ముందు భ్రమరాంబ మల్లికార్జున స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకుడు రఘువీరారెడ్డి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సింగయ్యపల్లి గోపి మెదక్ పార్లమెంటు కన్వీనర్ రామ్మోహన్ గౌడ్ జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు పాపన్న గారి రమేష్ గౌడ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సంఘసాని సురేష్ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాస్ మండల అధ్యక్షులు నర్సింలు ముదిరాజ్ మండల ప్రధాన కార్యదర్శి శక్తి కేంద్రం ఇన్చార్యులు వివిధ మోర్చాల అధ్యక్షులు బిజెపి నాయకులు పాల్గొన్నారు

## బీసీల ఐక్యత వర్ధిల్లాలి



నవతెలంగాణ -అక్కన్నపేట

అక్కన్నపేట మండలం గోవర్ధనగిరి గ్రామంలో బీసీల చైతన్య యాత్ర, మన ఓటు మన అభ్యర్ధికే వేసుకుందాం అనే కార్యక్రమాన్ని బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ కన్వీనర్ పచిమట్ల రవీందర్ గౌడ్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ అణ గారిన వర్గాలతో కలిసి పోరాటం చేస్తామన్నారు. 20 సంవత్సరాలుగా ఓసి వర్గాలే రాజకీయంగా ఎదిగారని, ఈసారి బీసీలకు అవకాశాలు ఇవ్వాలని కోరారు. లేదంటే బీసీ, అన్నగారిన వర్గాలమంతా ఒకటే ఎన్నికల్లో పోటీ చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో బీసీ నాయకులు పూదరి రవీందర్, ఇల్లందుల సత్తన్న గౌడ్, ఈసంపల్లి రాజు, సలీం, రఫీక్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ప్రవాస యోజన కార్యక్రమం



నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండలం పరిధిలోని నర్మెట గ్రామంలో బీజేపీ మండల అధ్యక్షులు బెదురు కుమార స్వామి ఆధ్వర్యంలో "సంపర్క్ సే సమర్ధన్ ఎమ్మెల్యే ప్రవాస్ యోజన" కార్యక్రమ మీటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అస్సాం రాష్ట్ర బీజేపీ ఎమ్మెల్యే అమ్య, ఆర్.కె. బుయాన్, జిల్లా అధ్యక్షులు దూది శ్రీకాంత్ రెడ్డ హాజరయ్యారు. గ్రామాల్లో పార్టీ బలోపేతం కోసం తీసుకోవలసిన చర్యలు వివరించడం జరిగింది. పార్టీ స్థితి గతులు, కార్యకర్తలకు భరోసా ఇచ్చే కార్యక్రమాలు చేయాలని పార్టీని అట్టడుగు వర్గాల వద్దకు తీసుకెళ్లాలని వివరించారు. సంపర్క్ సే సమర్ధన్‌లో భాగంగా పలువురు ప్రముఖులను కలిశారు. ఈ కార్యక్రమంలో నాయకులు విద్యాసాగర్, మల్లేషం, యాదమల్లు, తిరుపతి రావు, సతీష్, రవి, శ్రీనివాస్, స్వామి, అనిల్, సత్యం, తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ దేవాలయం వద్ద పులిహెూర పంపిణీ



నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

గజ్వేల్ అంగడిపెట్ హనుమాన్ దేవాలయం వద్ద హనుమాన్ భక్త బృందం ఆధ్వర్యంలో పులిహెూర పంపిణీ చేశారు. కీర్తి శేషులు గోలి ముత్యాలు జ్ఞాపకార్థం గోలి కృష్ణమూర్తి దంపతుల సౌజన్యంతో పులిహెూర అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ దైవ భక్తి కలిగి ఉండాలన్నారు. సేవాభావం తో మానవ జీవితం కొనసాగించాలన్నారు. కార్యక్రమం లో పాల్గొన్న అందరికి హనుమాన్ స్వామి కృపా కటాక్షములు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో లో నాచారం దేవస్థానం డైరెక్టర్ నంగు నూరి సత్యనారాయణ,కౌన్సిలర్ చందన రవీందర్,ఆర్యవైశ్య నాయకులు నోముల మహేందర్, కల్లూరి సత్యనారాయణ, కైలాస ప్రశాంత్, ఉమేష్,దుబకుంట లచ్చులు, రాము,శ్రీనివాస్ పాల్గొన్నారు.